# 24. అన్ నూర్ (కాంతి) సూరా

## పరిచయం

ఇది మదీనాలో అవతరించిన సూరా. దీనిలో 64 ఆయతులు ఉన్నాయి. ఈ సూరా ముఖ్యంగా ఇస్లామీయ ఆదేశాలను, ఇస్లామీయ నడవడికను నొక్కి చెప్పింది. ఈ బోధనలు వ్యక్తిగతంగాను, సాముదాయికంగాను ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఎంతయినా అవసరమైనవి. ఇందులో మనిషి నడవడిక, వ్యవహారశైలి ఎలా ఉండాలన్నది సుబోధకంగా వివరించడం జరిగింది. కుటుంబం సమాజానికి పునాదిగా పేర్కొనబడింది. ఆరోగ్యకరమైన సమాజానికి అత్యవసరమైన నైతిక ప్రమాణాలను ఈ సూరా మానవాళికి అందించింది. ఈ నైతికప్రమాణాలు సమాజంలోని రుగ్మతలను, చెడులను తొలగించి ఒక ఉత్తమసమాజ స్థాపనకు తోడ్పడే సూత్రాలు. నైతిక పతనాన్ని, విచ్చలవిడి వ్యవహారశైలిని, అరాచకాన్ని ఈ సూత్రాలు నిర్మూలిస్తాయి. ఈ సూత్రాలలో ముఖ్యమైనవి లైంగికపరమైన నేరాలకు పాల్పడేవారికి, అపవాదులు సృష్టించేవారికి సంబంధించినవి. ఇలాంటి వారిని తీవ్రంగా శిక్షించాలని ఈ సూరాలో చెప్పడం జరిగింది.

ఈ సూరాలో అల్లాహ్ సృజనాత్మక శక్తిసామర్థ్యాల గురించి క్లుప్తమైన వివరణ, అల్లాహ్ ఒకేఒక్కడని నిరూపించే వివరణ కూడా లభిస్తుంది. అల్లాహ్ మేఘాలను నెమ్మదిగా కదిలేలా చేస్తాడు. ఆ పిదప వాటిని ఒకచోట గుమిగూడేలా, వర్షించేలా చేస్తాడు. భారీ మేఘాలను, ఉరుములు పిడుగులతో కూడిన మేఘాలను ఆయన పంపగలడు. ఆయన రాత్రింబవలు ఒకదాని తర్వాత ఒకటి వచ్చేలా చేస్తాడు. అల్లాహ్ ప్రతి ప్రాణిని నీటి నుంచి సృష్టించాడు. తమ పొట్టలతో పాకే జంతువులను, రెండుకాళ్ళతో నడిచే జంతువులను, నాలుగు కాళ్ళతో నడిచే జంతువులను అన్నింటిని సృష్టించింది ఆయనే.

# سُورَةُ النُّورِ

# 24. అన్ నూర్[1] సూరా

అవతరణ :మదీనా ఆయతులు : 64

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

سُورَةٌ أَنزَلْنَاهَا وَفَرَضْنَاهَا وَأَنزَلْنَا فِيهَا آيَاتٍ بَيِّنَاتٍ لَّعَلَّكُمْ تَذَكَّرُونَ ①

**1** ఇది మేము అవతరింపజేసిన (ఒక) సూరా.[2] మరి మేమే దానిని విధించాము. మీరు జ్ఞాపకముంచుకునేందుకు, అందులో మేము స్పష్టమైన ఆయతులను (ఆజ్ఞలను) అవతరింపజేశాము.

الزَّانِيَةُ وَالزَّانِي فَاجْلِدُوا كُلَّ وَاحِدٍ مِّنْهُمَا مِائَةَ جَلْدَةٍ وَلَا تَأْخُذْكُم بِهِمَا رَأْفَةٌ فِي دِينِ اللَّهِ إِن كُنتُمْ تُؤْمِنُونَ بِاللَّهِ

**2** వ్యభిచారం చేసే స్త్రీ, వ్యభిచారం చేసే పురుషుడు – వారిద్దరిలో ఒక్కొక్కరికి నూరేసి కొరడా దెబ్బలు కొట్టండి.[3] మీరు

1. నూర్ సూరా, నిసా సూరా, అహ్జాబ్ సూరా – ఈ మూడు సూరాలలో స్త్రీలకు సంబంధించిన చాలా ముఖ్యమైన విషయాలు, సామాజిక నియమాలు, కట్టుబాట్లు వివరించబడ్డాయి.

2. ఆ మాటకొస్తే దివ్య ఖుర్ఆన్‌లోని సూరాలన్నీ అల్లాహ్ అవతరింపజేసినవే. కాని ఈ సూరా గురించి ఆయన ప్రత్యేకంగా ఇలా అన్నాడంటే ఇందులో వివరించబడిన ఆదేశాలను గురించి ముస్లింలకు మరింత గట్టిగా నొక్కిచెప్పాలన్నది ఆయన అభిమతం అన్నమాట.

3. సిగ్గుమాలిన పనికి పాల్పడిన వారికి విధించబడే శిక్ష గురించి ఇంతకుముందు నిసా సూరా (15వ ఆయతు)లో స్థూలంగా చెప్పటం జరిగింది. దేవుని తరఫున స్పష్టమైన నిర్ణయం జరిగే వరకూ వారిని ఇళ్లలో నిర్బంధించి ఉంచండి అని అక్కడ చెప్పబడింది. కాని నూర్ సూరాలోని ఈ ఆయతు అవతరించగానే దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రకటించారు : "అల్లాహ్ తాను చేసిన వాగ్దానం ప్రకారం వ్యభిచారానికి పాల్పడిన స్త్రీ పురుషులకు ప్రత్యేకమైన శిక్షను నిర్ధారించాడు. దాన్ని ఎలా అమలు పరచాలో మీరు నా దగ్గర నేర్చుకోండి. అదేమంటే, వ్యభిచారం చేసినవారు అవివాహిత స్త్రీ పురుషులైతే వారికి నూరేసి కొరడా దెబ్బల చొప్పున కొట్టండి. ఆ పని చేసినవారు వివాహిత స్త్రీ పురుషులైతే నూరేసి కొరడా దెబ్బలతోపాటు రాళ్లు రువ్వే శిక్షను కూడా అమలుపరచండి" (సహీహ్ ముస్లిం – కితాబుల్ హుదూద్. వస్సునన్). ఆ తరువాత ఆయన (స) వివాహితులైన వ్యభిచారులకు రాళ్లు రువ్వే (రజమ్) శిక్షను అమలు పరిచారు. నూరు కొరడా దెబ్బల (స్వల్ప) శిక్ష కూడా అందులో వచ్చేసింది. కాబట్టి

وَالْيَوْمِ الْاٰخِرِۚ وَلْيَشْهَدْ عَذَابَهُمَا طَآئِفَةٌ مِّنَ الْمُؤْمِنِيْنَ ②

అల్లాహ్‌పై, అంతిమదినంపై విశ్వాసం గలవారే అయితే వారిపై దైవాజ్ఞను (షరీయతు ప్రకారం శిక్షను) విధించే టప్పుడు మీకు ఎంతమాత్రం జాలి రాకూడదు.[4] పైగా వారిని శిక్షించే సమయంలో ముస్లింలలో కొంతమంది అక్కడ ఉండాలి.[5]

اَلزَّانِيْ لَا يَنْكِحُ اِلَّا زَانِيَةً اَوْ مُشْرِكَةً ۫ وَّالزَّانِيَةُ لَا يَنْكِحُهَآ

**3** వ్యభిచారి అయిన పురుషుడు వ్యభిచారం చేసే స్త్రీని లేక ముష్రిక్కు స్త్రీని తప్ప మరెవరినీ వివాహమాడలేడు. అలాగే వ్యభిచారానికి పాల్పడే స్త్రీ కూడా వ్యభిచారం చేసే పురుషుడిని లేక ముష్రిక్కు

ఇప్పుడెవరయినా వివాహం తరువాత కూడా వ్యభిచారానికి పాల్పడితే కేవలం శిలాశిక్ష (రజమ్) మాత్రమే ఉంటుంది. మహాప్రవక్త (సఅసం) తదనంతరం మార్గదర్శక ఖలీఫాల కాలంలోనూ, సహాబీల (రజి) కాలంలోనూ ఈ శిక్షే అమలుపరచబడింది. ఆ తరువాత ఇస్లామీయ విద్వాంసులు, ధర్మవేత్తలంతా ఈ శాసనంతో ఏకీభవించారు. ఇప్పటికీ ఈ విషయంలో వారందరి మధ్యా ఏకాభిప్రాయం ఉంది. ఒక్క ఖవారిజ్ వర్గం మాత్రం దీన్ని నిరాకరించింది. భారత ఉపఖండంలో ఇప్పటికీ ఈ చట్టంతో విభేదించేవారు కొందరున్నారు. ఈ శిక్షను నిరాకరించటమంటే మౌలికంగా హదీసులను నిరాకరించటమే. ఎందుకంటే ప్రామాణికమైన (సహీహ్), దృఢమైన (ఖవీ) హదీసుల ద్వారా రాళ్లు రువ్వే శిక్ష రూఢీ అవుతోంది. ఈ హదీసులను ఉల్లేఖించిన వారు కూడా భారీ సంఖ్యలో ఉన్నారు. అందువల్ల ధర్మం (దీన్)లో హదీసుకు గల ప్రాముఖ్యాన్ని, షరీయతు మూలాలను గురించి తెలిసిన వ్యక్తి ఎవరూ రాళ్లు రువ్వే శిక్షను త్రోసిపుచ్చడు.

4. అంటే దుర్మార్గులపై జాలితో శిక్షను ఉపసంహరించుకోవటంగానీ, సడలించటంగానీ చేయకండి. స్వాభావికంగా ఇక్కడ దయాదాక్షిణ్యాలను కనబరచటమంటే అది విశ్వాస (ఈమాన్) బలహీనతే.

5. బహిరంగంగా శిక్షను అమలుపరచటంలోని ప్రధాన ఉద్దేశం ఆ సంఘటన ద్వారా ప్రజాబాహుళ్యం గుణపాఠం గ్రహించాలన్నదే! సమాజంలో పరివర్తన రావాలన్నదే!! కాని దురదృష్టవశాత్తు నేడు ఇలాంటి బహిరంగ శిక్షలను క్రూరత్వానికి, రాక్షసత్వానికి ప్రతీకగా చిత్రీకరించటం జరుగుతోంది. ఈ ఆలోచన పసలేనిది. అజ్ఞానంతో

ٱلزَّانٍ أَوْ مُشْرِكٌ ۚ وَحُرِّمَ ذَٰلِكَ عَلَى ٱلْمُؤْمِنِينَ ۝٣

మగాణ్ణి తప్ప వేరితరులను మనువాడ జాలదు. విశ్వాసుల కొరకు ఇది నిషేధిం చబడింది.[6]

కూడుకున్నది. పైగా ఇది దైవాదేశాలపై తిరుగుబాటుకు ఆనవాలు వంటిది. ఈ చట్టాన్ని ఆటవిక చట్టంగా అభివర్ణించేవారు, తాము మానవతపాలిట దేవునికన్నా గొప్ప దయార్ద్ర హృదయులుగా నిరూపించుకోగోరుతున్నారన్నమాట! వాస్తవానికి దేవునికన్నా గొప్ప క్షమాశీలి, దయాశీలి ఎవరుంటారు?

6. ఈ వాక్యంలోని భావార్థంపై విద్వాంసుల మధ్య భేదాభిప్రాయాలున్నాయి. ఒక వర్గం అభిప్రాయం ఇది –

"ఇక్కడ వివాహం అంటే షరీయతు ప్రకారం జరిగే వివాహం (నికాహ్) కాదు. కేవలం లైంగిక సంబంధం మాత్రమే. వ్యభిచారం యొక్క నైచ్యాన్ని వివరించటం అసలు ఇక్కడ ముఖ్యోద్దేశం. దీనిభావం ఏమిటంటే దుర్నడత గల మగాడు తన లైంగిక వాంఛలను అక్రమ పద్ధతిలో తీర్చుకోవడానికి చెడిపోయిన ఆడదాని వద్దకు పోతాడు. అలాగే చెడిపోయిన ఆడది చెడిపోయిన మగాడి వైపుకు అర్రులు చాస్తుంది. అయితే విశ్వాసులకు మాత్రం ఇలా చేయటం ముమ్మాటికీ నిషిద్ధం. ఇక్కడ ముష్రిక్కు స్త్రీ, ముష్రిక్కు పురుషుడు అని ప్రత్యేకంగా ప్రస్తావించటాన్నిబట్టి విదితమయ్యేదేమిటంటే 'షిర్క్' కూడా వ్యభిచారాన్ని పోలినదే. ఒక ముష్రిక్కు ఏవిధంగా అల్లాహ్‌ను వదలి అన్యుల వైపుకు మొగ్గుతాడో అదే విధంగా పరాయి స్త్రీల రుచి మరిగిన ఒక వ్యభిచారి (మగవాడు) తన అర్ధాంగిని విడిచి పరాయి స్త్రీల కోసం పరుగులు తీస్తాడు. అలాగే వ్యభిచారిణి అయిన స్త్రీ తన భర్తను కాదని పరాయి మగాళ్ళతో కులుకుతుంది. ఈ విధంగా ముష్రిక్కులకు – వ్యభిచారులకు మధ్య ఒక విచిత్రమైన పోలిక ఉంది.

రెండవ వర్గం అభిప్రాయం ఇలా వుంది :

"ఈ వాక్యం యొక్క భావం ఏమిటంటే అడ్డదారులు తొక్కే వారు సాధారణంగా తమలాంటి జీవిత భాగస్వాములనే ఇష్టపడతారు. అలాగే ఇస్లాం ఈ సందర్భంగా ముస్లింలను అప్రమత్తం చేయదలచింది. వ్యభిచారం పరమ నీచమైన చేష్ట, పాపకార్యం అయినట్లే వ్యభిచారులతో వైవాహిక సంబంధాలు ఖాయం చేసుకోవటం కూడా నిషిద్ధమే. ఇమామ్ షౌకానీ ఈ అభిప్రాయం వైపు మొగ్గుచూపారు. హదీసుల ద్వారా కూడా ఈ అభిప్రాయానికి సమర్థన లభిస్తోంది. వ్యభిచారిణులైన స్త్రీలను వివాహమాడ టానికి కొంతమంది ప్రవక్త సహచరులు (రజి) అనుమతి కోరగా ఈ ఆయతు అవతరించింది. అంటే అలా చేయరాదని వారికి తాకీదు చేయబడింది. దీని ఆధారంగా పండితులేమన్నారంటే ఒక మగాడు ఒక ఆడదానితో అక్రమ సంబంధం పెట్టుకున్నా లేక ఒక ఆడది ఒక మగాడితో వ్యభిచరించినా – వారిద్దరూ పరస్పరం నికాహ్ చేసుకోవటం సమ్మతం కాదు. అయితే వారిద్దరూ బాహాటంగా, చిత్తశుద్ధితో పశ్చాత్తాపం

**4** శీలవతులైన స్త్రీలపై అపనిందను మోపి, దానికి సంబంధించిన నలుగురు సాక్షుల్ని తీసుకురాలేని వారికి ఎనభై కొరడా దెబ్బలు కొట్టండి. ఇక మీదట ఎన్నడూ వారి సాక్ష్యాన్ని ఆమోదించకండి. వారు అవిధేయులు.[7]

وَالَّذِينَ يَرْمُونَ الْمُحْصَنَاتِ ثُمَّ لَمْ يَأْتُوا بِأَرْبَعَةِ شُهَدَاءَ
فَاجْلِدُوهُمْ ثَمَانِينَ جَلْدَةً وَلَا تَقْبَلُوا لَهُمْ شَهَادَةً أَبَدًا ۚ
وَأُولَٰئِكَ هُمُ الْفَاسِقُونَ ﴿٤﴾

**5** అయితే ఆ తరువాత ఎవరు పశ్చాత్తాపం చెంది, తమ ప్రవర్తనను సరిదిద్దుకుంటారో[8] (అలాంటి వారిని) అల్లాహ్ క్షమిస్తాడు, కరుణిస్తాడు.

إِلَّا الَّذِينَ تَابُوا مِنْ بَعْدِ ذَٰلِكَ وَأَصْلَحُوا فَإِنَّ اللَّهَ
غَفُورٌ رَحِيمٌ ﴿٥﴾

**6** ఎవరయినా తమ భార్యలపై (అక్రమ సంబంధపు ) నిందమోపి, దానికి స్వయంగా తాము తప్ప మరెవరూ సాక్షులు లేని పక్షంలో వారిలో ప్రతి ఒక్కరూ నాలుగు సార్లు అల్లాహ్‌పై ప్రమాణం చేసి, తాను చెప్పేది నిజం అని పలకాలి. (అదే వారి సాక్ష్యం.)

وَالَّذِينَ يَرْمُونَ أَزْوَاجَهُمْ وَلَمْ يَكُنْ لَهُمْ شُهَدَاءُ إِلَّا
أَنْفُسُهُمْ فَشَهَادَةُ أَحَدِهِمْ أَرْبَعُ شَهَادَاتٍ بِاللَّهِ ۙ إِنَّهُ
لَمِنَ الصَّادِقِينَ ﴿٦﴾

---

చెంది, భవిష్యత్తులో పవిత్ర జీవితం గడపదలిస్తే అట్టి పరిస్థితిలో వారి మధ్య నికాహ్ (వివాహం) ధర్మసమ్మతం అవుతుంది (తఫ్సీర్ ఇబ్నె కసీర్).

7. ఈ ఆయతులో అపనిందకు విధించవలసిన శిక్ష తెలుపబడింది. సౌశీల్యవతులైన స్త్రీలపై నీలాపనిందలు మోపటం ఎంతపెద్ద పాపమో దీనిద్వారా తెలుస్తోంది. అలాగే ఏ పాపం ఎరుగని పురుషులకు అక్రమ సంబంధాన్ని అంటగట్టడం కూడా మహా పాపమే. ఈ అపనిందను మోపేవారు పురుషులైనా, స్త్రీలైనా సరే–వారు గనక తమ నిందారోపణకు ఆధారంగా నలుగురు సాక్షుల్ని హాజరుపరచలేని పక్షంలో వారు మూడు విధాలుగా శిక్షార్హులు: 1. వారికి 80 కొరడా దెబ్బలు వాయించాలి. 2. ఇక మీదట ఎన్నడూ వాళ్ల సాక్ష్యాల్ని పరిగణనలోకి తీసుకోకూడదు. 3. వారు దేవుని సన్నిధిలోనూ, ప్రజల దృష్టిలోనూ దుష్టులుగా పరిగణించబడతారు.

8. పశ్చాత్తాపం చెందినంతమాత్రాన కొరడా దెబ్బల శిక్షనుంచి వారు తప్పించుకోలేరు. ఆ శిక్ష ఎలాగూ పడుతుంది. మిగిలిన రెండు శిక్షల విషయం (అంటే వారి సాక్ష్యాల్ని ఆమోదించకూడదు. 2. వారు అవిధేయులుగా పరిగణించబడతారు)లో ద్వంద్వాభిప్రాయం ఉంది. పశ్చాత్తాపంచెందిన తరువాత వారు 'అవిధేయులు' కారు అని కొంత మంది విద్వాంసులు అంటున్నారు. మరికొంతమంది అభిప్రాయం ప్రకారం వారి

**7** అయిదవసారి – 'ఒకవేళ తాను చెప్పేది అబద్ధమైతే తనపై అల్లాహ్ శాపం పడుగాక!'[9] అని చెప్పాలి.

وَالْخَامِسَةُ أَنَّ لَعْنَتَ اللَّهِ عَلَيْهِ إِن كَانَ مِنَ الْكَاذِبِينَ ⑦

**8** ఇక ఆ స్త్రీ శిక్ష నుంచి బయటపడే మార్గం ఏమిటంటే, ఆమె నాలుగుసార్లు అల్లాహ్‌పై ప్రమాణం చేసి, 'తన భర్త చెప్పేది అబద్ధం' అని పలకాలి.

وَيَدْرَؤُا عَنْهَا الْعَذَابَ أَن تَشْهَدَ أَرْبَعَ شَهَادَاتٍ بِاللَّهِ إِنَّهُ لَمِنَ الْكَاذِبِينَ ⑧

**9** అయిదవసారి – 'ఒకవేళ అతను (తన భర్త) చెప్పేదే నిజమైతే, తనపై అల్లాహ్ ఆగ్రహం పడుగాక!'[9 (అ)] అని చెప్పాలి.

وَالْخَامِسَةَ أَنَّ غَضَبَ اللَّهِ عَلَيْهَا إِن كَانَ مِنَ الصَّادِقِينَ ⑨

సాక్ష్యాలు కూడా పశ్చాత్తాపం తరువాత ఆమోదించబడతాయి. ఇమామ్ షౌకానీ ఈ రెండవ అభిప్రాయాన్నే సమర్థించారు. మూలంలోని 'ఎన్నడూ' (అబదన్) అనే పదానికి ఆయన "అపనిందలు మోపుతూ ఉన్నంత కాలం వరకు" అని భాష్యం చెప్పారు.

9. ఈ ఆయతుల్లో **'లిఆన్'** పద్ధతి తెలుపబడింది. భర్త తన భార్యను పరాయి మగాడితో తప్పుడు పనిచేస్తుండగా తన కళ్ళారా చూశాడనుకోండి – అక్రమ లైంగిక సంబంధం ఏర్పరచుకున్నందుకు శిక్ష విధించాలంటే ప్రత్యక్షంగా చూసినట్లు నలుగురు సాక్షుల్ని తీసుకురావాలి. తాను గాకుండా మరో ముగ్గురు సాక్షుల్ని సమర్పించనంతవరకూ, తన భార్యను శిక్షించటానికి వీలుపడదు.

అయితే స్వాభిమాని అయిన ఏ భర్తకూడా తన భార్యను పరాయి పురుషునితో కులుకు తుండగా చూసి, ఆ చెడిపోయిన ఆడదానితో కాపురం చేయలేడు. అందుకే ఇస్లామీయ షరీయతు ఈ సమస్యకు 'లిఆన్' రూపంలో పరిష్కారం చూపింది. అట్టి పరిస్థితిలో ఆ వ్యక్తి న్యాయమూర్తి సమక్షంలోనో లేదా రాజ్యాధికారి సమక్షంలోనో నాలుగుసార్లు దేవునిపై ప్రమాణంచేసి, తన భార్య అక్రమ సంబంధం ఏర్పరచుకుని ఉండగా తాను చూశానని, తాను చెప్పేది పూర్తిగా సత్యం అని చెప్పాలి. ఒకవేళ తాను చెప్పేది అబద్ధమైన పక్షంలో తనపై అల్లాహ్ శాపం పడుగాక! అని పలకాలి.

9. (అ) భర్త పలికిన సాక్ష్యానికి సమాధానంగా భార్య నాలుగుసార్లు దేవునిపై ప్రమాణం చేసి, అతను చెప్పేది అబద్ధమని అనాలి. అయిదవసారి – ఒకవేళ తన భర్త నిందారోపణలో సత్యవంతుడైతే (నేను చెప్పేది అబద్ధమైతే), నాపై దైవాగ్రహం విరుచుకుపడుగాక! అని పలకాలి. ఇట్టి పరిస్థితిలో ఆమె వ్యభిచార శిక్షనుంచి బయట పడగలదు. ఆ తరువాత వారిద్దరి మధ్య–శాశ్వితంగా–వేర్పాటు జరిగిపోతుంది. ఈ పద్ధతిని 'లిఆన్' అని ఎందుకన్నారంటే– ఇందులో ఇరువురు వ్యక్తులూ (భార్యాభర్తలు)

**10** అల్లాహ్ అనుగ్రహము, ఆయన దయా దాక్షిణ్యాలే గనక మీపైన లేకుండా పోతే[10] (మీరు కష్టాల పాలయ్యేవారు). అల్లాహ్ పశ్చాత్తాపాన్ని ఆమోదించేవాడు, వివేకవంతుడు.

وَلَوْلَا فَضْلُ اللّٰهِ عَلَيْكُمْ وَرَحْمَتُهٗ وَاَنَّ اللّٰهَ تَوَّابٌ حَكِيْمٌ ⑩

**11** ఈ పెద్ద అపనిందను కల్పించి తెచ్చినది[11] కూడా మీలోని ఒక వర్గమే.[12]

اِنَّ الَّذِيْنَ جَآءُوْ بِالْاِفْكِ عُصْبَةٌ مِّنْكُمْ ۚ لَا تَحْسَبُوْهُ شَرًّا لَّكُمْ

తాము చెప్పేది అబద్ధమైన పక్షంలో తాము దేవుని శాపానికి పాత్రులం అని ఖరారు చేస్తారు. అంతిమ దైవప్రవక్త(స) కాలంలో ఇలాంటి సంఘటనలు కొన్ని ఎదురయ్యాయి. హదీసులలో అవి వివరంగా వచ్చాయి. ఆ సంఘటనలే ఈ దైవాదేశాల అవతరణకు కారణ భూతమయ్యాయి.

10. దీని భావం ఏమిటంటే అల్లాహ్ అపార కరుణామయుడు గనకనే ఈ లోకం ముందుకు సాగుతోంది. ఆయనే గనక తలచుకుంటే అబద్ధం చెప్పిన వ్యక్తిపై అప్పటికప్పుడే ఆగ్రహం చెందేవాడు. కాని ఆయన అత్యంత దయామయుడు. పశ్చాత్తాపం చెందేందుకు అవకాశం ఇచ్చాడు. నిష్కల్మషమైన మనసుతో చెందే పశ్చాత్తాపాన్ని అంగీకరిస్తానని హామీ ఇచ్చాడు. ఆయన తన దాసుల తప్పులను మరుగుపరుస్తాడు. చేసిన తప్పుకు సిగ్గుతో కుంచించుకుపోయి, క్షమాభిక్ష వేడుకునే వారిని ఆయన తన కారుణ్యంతో కప్పేస్తాడు. అదే సమయంలో ఆయన వివేచనాపరుడు కూడా. ఈ 'లిఆన్' పద్ధతి ద్వారా ఆయన పౌరుషం గల మగవాళ్ల కోసం అత్యుత్తమమైన పరిష్కార మార్గాన్ని ప్రతిపాదించాడు.

11. ఇది **'ఇఫ్క్ సంఘటన'**గా ప్రసిద్ధికెక్కింది. ఆ కాలంలోని కపటులు మహాప్రవక్త (సఅసం) ధర్మపత్ని అయిన హజ్రత్ ఆయిషా (ర.అన్హా) పై అపనిందను మోపి, ఆమెను కళంకితురాలిగా చిత్రించటానికి కుట్రపన్నారు. అయితే అల్లాహ్ దివ్య ఖుర్ఆన్‌లో హజ్రత్ ఆయిషా (ర.అన్హా)ను నిర్దోషిగా ప్రకటించి, ఆమె సౌశీల్యాన్ని స్వయంగా ధృవీకరించాడు.

**ఈ సంఘటన పూర్వాపరాలివి** : పరదా ఆజ్ఞలు అవతరించిన తరువాత జరిగిన సంఘటన అది. మహాప్రవక్త (స) బనీ ముస్తలిఖ్ వారితో యుద్ధంచేసి, తన సైనిక సమూహంతో సహా మదీనాకు తిరిగి వస్తున్నారు. మదీనా నగరం మరికొంత దూరంలో ఉండగా సాయంత్రం ఒకచోట విడిది చేశారు. ఈ ప్రయాణంలో హజ్రత్ ఆయిషా (ర.అన్హా) కూడా మహాప్రవక్త (స) వెంట ఉన్నారు. తెల తెల వారుతుండగా పయనబృందం బయలుదేరింది. హజ్రత్ ఆయిషా (ర.అ)గారి అంబారీని బిడారులోని కొందరు ఒంటెపై పెట్టారు. కాని ఆమెగారు ఆ అంబారీలో లేరు. కాలకృత్యాల

| | |
|---|---|
| మీరు దీనిని మీ పాలిట కీడుగా భావించకండి. పైగా ఇది మీ కొరకు | بَلْ هُوَ خَيْرٌ لَّكُمْ ۭ لِكُلِّ امْرِئٍ مِّنْهُمْ مَّا اكْتَسَبَ مِنَ الْاِثْمِ ۚ وَالَّذِيْ |

కోసం వెళ్ళినప్పుడు తాను పోగొట్టుకున్న కంఠహారాన్ని వెతకటంలో ఆమె నిమగ్నమై ఉన్నారు. ఈ లోగా ప్రయాణబృందం ముందుకు సాగిపోయింది. తీరా ఆమెగారు తిరిగి వచ్చిచూస్తే అక్కడ ఎవరూ లేరు. తాను అంబారీలో లేనన్న సంగతిని తెలుసుకున్నప్పుడు వాళ్ళే తనను వెతుక్కుంటూ తిరిగివస్తారని బీబీ ఆయిషా (ర.అ) తలపోసి, అక్కడే దుప్పటి కప్పుకుని నిద్రపోయారు. కాస్సేపటికి సఫ్వాన్ బిన్ ముఅత్తల్ సులమీ (రజి) అక్కడికి వచ్చారు. ప్రయాణీకులు వెనుక మరచిపోయిన వస్తువులను సేకరించుకుని వచ్చే బాధ్యత ఆయనగారికి అప్పగించబడింది. ఆయనగారు పరదా ఆజ్ఞలు రాకముందు బీబీ ఆయిషా (ర.అన్హా)ను చూసి ఉన్నారు. అందువల్ల ఆయన ఆమెను గుర్తుపట్టి "ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్" అని పలకగానే ఆమె వచ్చి ఒంటెపై కూర్చున్నారు. సఫ్వాన్ మాత్రం ఒంటె ముక్కుతాడు పట్టుకుని నడవసాగారు. మధ్యాహ్నానికల్లా వారు బిడారులోకి వచ్చి చేరగలిగారు.

హజ్రత్ ఆయిషా (ర.అన్హా) సఫ్వాను ఒంటెపై కూర్చొని రావటం చూసిన కపటులు దీన్ని అదనుగా తీసుకుని విజృంభించారు. కపటుల నాయకుడైన అబ్దుల్లా బిన్ ఉబై పరమ దుర్మార్గుడు. ఈ సంఘటనను సాకుగా తీసుకుని దుష్ప్రచారం మొదలెట్టాడు. ఈ ఏకాంతం, ఈ వేర్పాటు కాకతాళీయంగా జరిగింది కాదని చెప్పి, దాన్ని చిలవలు పలువలు చేసి కథలల్లాడు. వాస్తవానికి హజ్రత్ ఆయిషా గానీ, సఫ్వాన్ గానీ ఏ పాపం ఎరుగరు. కొంతమంది విధేయులైన ముస్లింలు కూడా కపటులు సాగించిన ఈ దుష్ప్రచార ప్రభావానికి లోనయ్యారు. హజ్రత్ హస్సాన్, మిస్తహ్ బిన్ అసాస, హమ్నా బిన్తె జహష్ వారిలో కొందరు. (ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సహీహ్ హదీసులలో ఉన్నాయి.) వదంతులు దావానలంలా వ్యాపింపజేయబడ్డాయి. మహాప్రవక్త (స) వారి మనసు నొచ్చుకుంది. అల్లాహ్ ఈ అపనిందలోని నిజానిజాలను తెలిపే వరకూ – సుమారు ఒక నెల రోజుల వరకూ – మహాప్రవక్త (స) తీవ్రమైన మనస్తాపానికి గురయ్యారు. మరోవైపు హజ్రత్ ఆయిషా (ర.అన్హా) ఏడ్చి ఏడ్చి అస్వస్థతకు లోనయ్యారు. ఎట్టకేలకు అల్లాహ్ హజ్రత్ ఆయిషా (ర.అన్హా) సౌశీల్యాన్ని గురించి స్పష్టమైన వాక్యాలను పంపి, కపటుల కపట చేష్టలను బయట పెట్టాడు. కపటుల మాయాజాలంలో పడి, సాక్షాత్తూ దైవప్రవక్త సతీమణి శీలాన్నే శంకించిన కొంతమంది ముస్లింలను మందలించాడు.

**'ఇఫ్క్'** అంటే వాస్తవాన్ని వక్రీకరించటం, తలక్రిందులుగా చేసివేయటం అని అర్థం. కపటులు ఈ సంఘటనలోని నిజాలకు మసిపూసి కలుషితం చేయటంల్ల ఇది 'ఇఫ్క్ సంఘటన'గా ప్రసిద్ధి చెందింది.

تَوَلّٰى كِبْرَهٗ مِنْهُمْ لَهٗ عَذَابٌ عَظِيْمٌ ﴿١١﴾

మేలైనదే.[13] కాకపోతే (ఈ వ్యవహారంలో), వారిలో ప్రతి ఒక్కరికీ వారు సంపాదించిన దాన్ని బట్టి పాపం లభిస్తుంది. మరి వారిలో చాలా పెద్ద పాత్రను పోషించిన వాడికి మాత్రం మహా శిక్ష పడుతుంది.[14]

لَوْلَآ اِذْ سَمِعْتُمُوْهُ ظَنَّ الْمُؤْمِنُوْنَ وَالْمُؤْمِنٰتُ بِاَنْفُسِهِمْ خَيْرًا وَّقَالُوْا هٰذَآ اِفْكٌ مُّبِيْنٌ ﴿١٢﴾

**12** దాన్ని గురించి వినగానే విశ్వాసులైన స్త్రీ పురుషులు తమ వారిపట్ల మంచి తలంపుతో, "ఇది పచ్చి అభాండం"[15] అని ఎందుకనలేదు?

لَوْلَا جَآءُوْ عَلَيْهِ بِاَرْبَعَةِ شُهَدَآءَ فَاِذْ لَمْ يَاْتُوْا بِالشُّهَدَآءِ فَاُولٰٓئِكَ عِنْدَ اللّٰهِ هُمُ الْكٰذِبُوْنَ ﴿١٣﴾

**13** దీనిపై వారు నలుగురు సాక్షుల్ని ఎందుకు తీసుకురాలేదు? సాక్షుల్ని తీసుకు రానందున ఈ నీలాపనిందను మోపిన వారు అల్లాహ్ సన్నిధిలో అబద్ధాల కోరుల య్యారు.

12. ఒక వర్గాన్ని, ఒక జట్టును **'ఉస్బతున్' (عُصْبَةٌ)** గా పేర్కొంటారు. ఉస్బతున్ అనే పదంలో బలం, శక్తి అనే అర్థాలు ఉన్నాయి. జట్టులో ఒకరికి మరొకరి ద్వారా బలం చేకూరుతుంది. కాబట్టి దాన్ని 'ఉస్బతున్' అన్నారు.

13. ఈ సంఘటన మూడు విధాలుగా మేలైనది. 1. దీనివల్ల బాధితులకు కలిగిన బాధకుగాను పుణ్యం లభిస్తుంది. 2. హజ్రత్ ఆయిషా (ర.అన్హా) పాతివ్రత్యాన్ని గురించి ఆకాశం నుంచి ప్రకటన గావించబడింది. దానివల్ల ఆమె వంశప్రాశస్త్యం, మర్యాద మరింతగా ఇనుమడించింది. మరోవైపు కపటుల బండారం బయటపడింది. 3. విశ్వాసులకు ఈ సంఘటన గుణపాఠంగా మిగిలింది. నిరాధారమైన ఆరోపణలను తేలిగ్గా నమ్మరాదని, మర్యాదస్తుల, శీలవతుల విషయంలో మరింత బాధ్యతగా మెలగాలని ఇది సూచిస్తోంది.

14. అంటే కపటుల నాయకుడైన అబ్దుల్లా బిన్ ఉబైకి అని భావం.

15. ఇక్కణ్ణుంచి విశ్వాసుల శిక్షణ, సంస్కరణకు సంబంధించిన ఉపదేశాలు రాబోతున్నాయి. ముస్లింలు అందరూ ఒకే మార్గంపై నడవవలసిన వారు. ఒకే ధర్మాన్ని అవలంబించే వారు. వారంతా ఒకే ప్రాణం వంటివారు. అటువంటి శ్రేష్ఠ సమాజ సభ్యులు ఏం చేయాల్సింది? ఇలాంటి వదంతులు పుట్టినప్పుడు తక్షణం ఖండించాల్సింది. అది పచ్చి అభాండం అని చెప్పాల్సింది.

**14** ఇహపరలోకాలలో మీపై అల్లాహ్ అనుగ్రహం, ఆయన దయ గనక ఉండక పోతే ఏ మాటల్లోనయితే మీరు పడి పోయారో, దానికి పర్యవసానంగా, ఓ పెద్ద శిక్ష మిమ్మల్ని చుట్టుకునేదే.

وَلَوْلَا فَضْلُ اللّٰهِ عَلَيْكُمْ وَرَحْمَتُهٗ فِى الدُّنْيَا وَالْاٰخِرَةِ لَمَسَّكُمْ فِىْ مَاۤ اَفَضْتُمْ فِيْهِ عَذَابٌ عَظِيْمٌ ﴿١٤﴾

**15** (ఎందుకంటే) అప్పుడు మీరు ఆ విషయాన్ని ఆ నోటా ఈ నోటా అందుకుని (వ్యాపింపజేశారు.) మీకు ఏమాత్రం తెలియని విషయాన్ని మీ నోటితో పేలటం మొదలెట్టారు. మీరు దాన్ని చిన్న విషయంగా భావించారు. కాని అల్లాహ్ దృష్టిలో మాత్రం అది చాలా పెద్ద విషయం.

اِذْ تَلَقَّوْنَهٗ بِاَلْسِنَتِكُمْ وَتَقُوْلُوْنَ بِاَفْوَاهِكُمْ مَّا لَيْسَ لَكُمْ بِهٖ عِلْمٌ وَّتَحْسَبُوْنَهٗ هَيِّنًا ۖ وَّهُوَ عِنْدَ اللّٰهِ عَظِيْمٌ ﴿١٥﴾

**16** అసలు మీరు ఆ మాట వినగానే, "ఇలాంటి మాట చెప్పటం మనకు ఎంత మాత్రం తగదు. ఓ అల్లాహ్! నీవు పరమ పవిత్రుడవు. ఇది మాత్రం పెద్ద అభాండమే" అని ఎందుకు అనలేదు?[16]

وَلَوْلَاۤ اِذْ سَمِعْتُمُوْهُ قُلْتُمْ مَّا يَكُوْنُ لَنَاۤ اَنْ نَّتَكَلَّمَ بِهٰذَا ۖ سُبْحٰنَكَ هٰذَا بُهْتَانٌ عَظِيْمٌ ﴿١٦﴾

16. అపనింద మోపినవారు తమ నిందారోపణకు ఆధారంగా నలుగురు సాక్షుల్ని తీసుకురావలసి ఉండగా ఒక్క సాక్ష్యాన్ని కూడా తేలేదు. అయినప్పటికీ మీరు ఆ నీలాపనిందను మోపిన వారిని అసత్యవాదులుగా ఖరారు చేయలేదు. అందుకే ఈ ఆయతులు అవతరించిన తరువాత హజ్రత్ హస్సాన్, మిస్తహ్, హమ్నా బిన్తె జహష్ (రజి అల్లాహు అన్హుం)లకు కొరడా దెబ్బల శిక్ష విధించబడింది (ముస్నదె అహ్మద్–6, పేజీ – 30; తిర్మిజీ – నెం. 3181; అబూ దావూద్ – నెం. 4474; ఇబ్నుమాజా– నెం. 2567). కపటుల నాయకుడైన అబ్దుల్లా బిన్ ఉబైకి మాత్రం శిక్ష విధించలేదు. ఎందుకంటే వాడికోసం పరలోకంలో విధించబడే శిక్ష తగిన శిక్ష అని భావించబడింది. అదీగాక, ఈ వ్యవహారంలో పాలుపంచుకున్న విశ్వాసులకు శిక్ష ఇహలోకంలోనే విధించి వారిని పవిత్రుల్ని చేయటం ముఖ్యం. మరోవైపు కపటులందరినీ శిక్షిస్తూపోతే ముస్లిం సమాజంలో చీలికవచ్చే అవకాశం ఉంది. ఆ జటిల పరిస్థితులను ఎదుర్కోవటం చాలా కష్టం. అందువల్ల కపటుల సంగతిని అల్లాహ్‌కు అప్పగించి, సంయమనంతో వ్యవహరించటం జరిగింది (ఫత్‌హుల్ ఖదీర్).

ఈ వాక్యాలలో చెప్పబడిన మరో ముఖ్య విషయం ఏమిటంటే దైవానుగ్రహం మీపై ఉండబట్టి సరిపోయింది. లేనిపక్షంలో – నిరాధారమైన ఒక విషయాన్ని మీరు

يَعِظُكُمُ اللّٰهُ اَنْ تَعُوْدُوْا لِمِثْلِهٖۤ اَبَدًا اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ﴿١٧﴾

**17** మీరు నిజమైన విశ్వాసులే అయితే ఇక మీదట ఎన్నడూ ఇలాంటి చేష్టకు పాల్పడ రాదని అల్లాహ్ మీకు బోధపరుస్తున్నాడు.

وَيُبَيِّنُ اللّٰهُ لَكُمُ الْاٰيٰتِ ؕ وَاللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ﴿١٨﴾

**18** అల్లాహ్ మీకు తన ఆయతులను విశద పరుస్తున్నాడు. అల్లాహ్ అన్నీ తెలిసిన వాడు, వివేకవంతుడు.

اِنَّ الَّذِيْنَ يُحِبُّوْنَ اَنْ تَشِيْعَ الْفَاحِشَةُ فِى الَّذِيْنَ اٰمَنُوْا لَهُمْ
عَذَابٌ اَلِيْمٌ ۙ فِى الدُّنْيَا وَالْاٰخِرَةِ ؕ وَاللّٰهُ يَعْلَمُ وَاَنْتُمْ لَا تَعْلَمُوْنَ ﴿١٩﴾

**19** ముస్లింలలో అశ్లీలత వ్యాపించాలని కోరుకునే వారికి ప్రపంచంలోనూ, పరలోకంలోనూ వ్యధాభరితమైన యాతన ఉంది.[17] అల్లాహ్‌కు అంతా తెలుసు. కాని మీకు తెలియదు.

చిలువలు పలువలు చేసిన తీరుకుగాను మీపై దైవాగ్రహం విరుచుకుపడేది. మీరు దిక్కుతోచని స్థితికి లోను కావలసి వచ్చేది. దీన్నిబట్టి విదితమయ్యేదేమిటంటే వదంతులను గుడ్డిగా నమ్మటం, వాటిని వ్యాపింపజేయటం మహాపరాధం. దీనికిగాను మనిషి తీవ్రమయిన శిక్షకు గురికావలసి ఉంటుంది.

అదీగాక ఈ వ్యవహారం దైవప్రవక్త (సఅసం) పరువు ప్రతిష్ఠలతో, మానమర్యాదలతో ముడిపడినది. ఇంతటి ముఖ్యమైన వ్యవహారాన్ని మీరు చాలా తేలిగ్గా తీసుకున్నారు. దీన్నిబట్టి తెలిసేదేమిటంటే ఒకరిపై బలాత్కారం చేయటం, శీలాపహరణం చేయటం మాత్రమే నేరం కాదు, ఒకరి పరువు ప్రతిష్ఠల్ని మంటగలిపేందుకు ప్రయత్నం చేయటం, గౌరవంగా బ్రతికే వారిని రచ్చకీడ్చి బురద చల్లడం, వారి ఇమేజ్‌ని పాడు చేయడానికి కుట్రలు పన్నటం–ఇత్యాదివన్నీ అల్లాహ్ దృష్టిలో మహాపరాధంగా, మహా పాపంగా పరిగణించబడతాయి. కాబట్టి (ఓ ముస్లిములారా!) ఇలాంటి విషయాల్ని చిన్న విషయాలుగా భావించకండి.

అందుకే ఆయతులో ఈ విధంగా అనబడింది –

మహాప్రవక్త ధర్మపత్ని అయిన బీబీ ఆయిషా (ర.అన్హా)పై నిందమోపబడినపుడు, "అసలలాంటి మాటను నోటితో పలకటం కూడా శోభాయమానం కాదు" అని మీరు ఎందుకు చెప్పలేదు. అందుకే ఇమామ్ మాలిక్ (రహ్మ.లై) ఇలా వ్యాఖ్యానించారు: సోకాల్డ్ ముస్లింలు ఎవరయినాసరే–ఎప్పుడైనా–బీబీ ఆయిషా (ర.అన్హా) విషయంలో నోరుజారి మాట్లాడితే వారు అవిశ్వాసులు (కాఫిర్లు)గా ఖరారు చేయబడతారు. ఎందుకంటే ఆ శీలవతిని గురించి చెడుగా మాట్లాడటమంటే అల్లాహ్‌ను, ఖుర్ఆన్‌ను ధిక్కరించటమే. (ఐసరుత్తఫాసీర్)

17. **'ఫాహిషతున్'** (فاحشة) అంటే నీతిబాహ్యత, అశ్లీలత, సిగ్గుమాలినతనం అన్న

**20** అల్లాహ్ దయానుగ్రహాలే గనక మీపై లేకపోయినట్లయితే (మీ నిర్వాకానికి గాను ఇప్పటికే శిక్ష అవతరించేది). అల్లాహ్ ప్రేమమయుడు, కనికరం కలవాడు[18] (కాబట్టి సరిపోయింది).

وَلَوْلَا فَضْلُ اللَّهِ عَلَيْكُمْ وَرَحْمَتُهُ وَأَنَّ اللَّهَ رَءُوفٌ رَّحِيمٌ ﴿٢٠﴾

**21** ఓ విశ్వాసులారా! షైతాను అడుగు జాడల్లో నడవకండి. షైతాను అడుగు జాడ లలో నడిచే వారికి వాడు అశ్లీలతను, చెడు పనులను గురించి మాత్రమే ఆదేశిస్తాడు. అల్లాహ్ చలువ, ఆయన దాక్షిణ్యం గనక మీపై లేకపోతే మీలో ఎవడూ, ఎన్నటికీ పరిశుద్ధుడు అయ్యేవాడు కాడు. అయితే అల్లాహ్ తాను కోరిన వారిని పరిశుద్ధులుగా చేస్తాడు.[19] అల్లాహ్ అంతా వినే వాడు, అన్నీ తెలిసినవాడు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَتَّبِعُوا خُطُوَاتِ الشَّيْطَانِ ۚ وَمَن يَتَّبِعْ خُطُوَاتِ
الشَّيْطَانِ فَإِنَّهُ يَأْمُرُ بِالْفَحْشَاءِ وَالْمُنكَرِ ۚ وَلَوْلَا فَضْلُ اللَّهِ عَلَيْكُمْ
وَرَحْمَتُهُ مَا زَكَىٰ مِنكُم مِّنْ أَحَدٍ أَبَدًا وَلَٰكِنَّ اللَّهَ يُزَكِّي مَن يَشَاءُ ۗ
وَاللَّهُ سَمِيعٌ عَلِيمٌ ﴿٢١﴾

---

అర్థాలు వస్తాయి. దివ్య ఖుర్ఆన్ వ్యభిచారాన్ని కూడా 'ఫాహిషతున్'గానే పేర్కొంది (బనీ ఇస్రాయీల్). అక్రమ సంబంధాన్ని అంటగట్టే వదంతులను కూడా ఇక్కడ 'నీతిబాహ్యత'గానే అల్లాహ్ అభివర్ణించాడు. పైగా ఇలాంటి చెడుగును వ్యాపింపజేయటం ఇహపరలోకాలలో బాధాకరమైన శిక్షను కొనితెచ్చుకోవటంగా ఖరారు చేశాడు. నీతిబాహ్యతకు సంబంధించిన ఒక అబద్ధాన్ని సమాజంలో వ్యాపింపజేయటమే దైవసన్నిధిలో ఇంత ఘోరమైన నేరమైనప్పుడు, ఒక ముస్లిం సమాజంలో అహోరాత్రులు అశ్లీలాన్ని, చెడును వ్యాపింపజేసే ప్రచార ప్రసార సాధనాలను ఇంటింటికీ చేర వేయటం, ఇంటిల్లిపాదీ అశ్లీల సాహిత్యాన్ని చదవటం, బూతు సినిమాలను, సీరియళ్లను సపరివార సమేతంగా చూచి తరించటం ఇంకెంత ఘోరమైన పాపమో కాస్త ఆలోచించాలి. ఇలాంటి చెడును వ్యాపింపజేసే ఆఫీసులలో, కంపెనీలలో పని చేసేవారు ఈ పాప బాధ్యత నుంచి ఎలా తప్పించు కోగలుగుతారు?

18. మీ వల్ల జరిగిన ఘోరమైన తప్పిదాన్ని అల్లాహ్ క్షమించటం వల్ల మీరు బ్రతికిపోయారు. ఆయనే గనక మీ చేష్టపై ఆగ్రహించి ఉంటే ఈపాటికి మీరేమై ఉండేవారో ఆలోచించండి!?

19. షైతాన్ పాదచిహ్నాలలో నడవరాదని తాకీదుచేసిన తరువాత, 'దైవకటాక్షమే గనక లేకపోయినట్లయితే మీలోఎవరూ పవిత్రులుగా ఉండేవారు కాదు' అని చెప్పటం గమనార్హం. అంటే కొద్దిమంది తప్ప ముస్లింలలోని మిగిలిన వారంతా ఈ భావ కాలుష్యానికి దూరంగా ఉండటం ముమ్మాటికీ దైవకృపే. లేకుంటే వారు కూడా ఆ

وَلَا يَأْتَلِ أُولُوا الْفَضْلِ مِنكُمْ وَالسَّعَةِ أَن يُؤْتُوا أُولِي الْقُرْبَىٰ
وَالْمَسَاكِينَ وَالْمُهَاجِرِينَ فِي سَبِيلِ اللَّهِ ۖ وَلْيَعْفُوا وَلْيَصْفَحُوا ۗ
أَلَا تُحِبُّونَ أَن يَغْفِرَ اللَّهُ لَكُمْ ۗ وَاللَّهُ غَفُورٌ رَّحِيمٌ ﴿٢٢﴾

**22** మీలోని ఐశ్వర్యవంతులు, స్థితిమంతులు తమ బంధువులకు, నిరుపేదలకు, అల్లాహ్ మార్గంలో స్వస్థలం వదలి వచ్చిన వారికి 'ఇవ్వబోము' అని ఒట్టు పెట్టుకోరాదు. పైగా వారిని క్షమించాలి. (వారి పట్ల) మన్నింపుల వైఖరిని అవలంబించాలి. ఏమిటీ, అల్లాహ్ మిమ్మల్ని క్షమించాలని మీరు అభిలషించరా?[20] అల్లాహ్ మాత్రం (తప్పులను) క్షమించేవాడు, కరుణామయుడు.

పాపపు వెల్లువలో కొట్టుకు పోయేవారే. కాబట్టి అనుక్షణం ముస్లింలు షైతాన్ మోసపూరిత ప్రయత్నాల పట్ల కడు అప్రమత్తంగా ఉండాలి. ఆ శాపగ్రస్తుని బారినుంచి రక్షణకోసం నిరంతరం అల్లాహ్ శరణు వేడుతూ ఉండాలి. అలాగే; తమ మానసిక దౌర్బల్యం వల్ల షైతాన్ ఎత్తుగడలకు చిత్తయి పోయిన మీ సోదరులను పొద్దస్తమానం కించపరచకుండా, వారి దిద్దుబాటు కోసం కృషిచేయండి.

20. ఈ అపనిందలో పాల్గొన్న మిస్తహ్ పేదవారు. దైవమార్గంలో వలస వచ్చినవారు (ముహాజిర్). పైగా ఆయన హజ్రత్ అబూబక్ర్ (రజి) గారికి పిన్నికొడుకు అవుతారు. అందువల్ల ఆయన పోషణా బాధ్యతను హజ్రత్ అబూబక్ర్ (రజి) స్వీకరించారు. కాని ఈ సంఘటన కారణంగా ఆ తండ్రి మనస్సు చివుక్కుమంది. ఇలా జరగటం సహజం కూడాను. ఇకమీదట ఎన్నడూ మిస్తహ్‌కు ఆర్థిక సహాయం అందజేయనని హజ్రత్ అబూబక్ర్ (రజి) కోపంతో ఒట్టేసుకున్నారు. ఈ విధంగా ప్రతిన బూనటం అల్లాహ్‌కు నచ్చలేదు. హజ్రత్ అబూబక్ర్ (రజి) మామూలు వ్యక్తి కారు. సాధారణ వ్యక్తి వల్ల ఇలాంటి చిన్న పొరపాటు జరిగితే అది తీవ్రంగా పరిగణించబడేది కాదేమో! కాని ఆ తండ్రి మనసు ఎంతగా తల్లడిల్లినప్పటికీ – ప్రతీకారవాంఛతో – ధనసహాయాన్ని నిలిపివేస్తాననటం ఆయన సత్యసంధతకు, ఔదార్యానికి శోభాయమానం కాదుకదా! అందుకే అల్లాహ్ చాలా సుతిమెత్తగా అబూబక్ర్ (రజి) మానవ సహజ దౌర్బల్యాన్ని ఎత్తిచూపిస్తూ, మన్నింపుల వైఖరిని అవలంబించవలసిందిగా ఉపదేశించాడు. అల్లాహ్ మీ తప్పుల్ని మన్నించాలన్నది మీ అభిమతం కాదా?! అంటూ క్షమాగుణాన్ని, ప్రేమసాగరాన్ని చిలికించాడు. ఈ ఆదేశాన్ని విన్నంతనే హజ్రత్ అబూబక్ర్ (రజి) లోని గుండె ద్రవించింది. ఔదార్యం వర్షించసాగింది. "ఓ ప్రభూ! నీ క్షమాభిక్షను ఎందుకు అభిలషించము? నీవు మమ్మల్ని క్షమించాలని మనసారా కోరుకుంటున్నాము" అని ప్రతిస్పందించారు. తరువాత ఆయన తన ప్రమాణ భంగానికి పరిహారం (కఫ్ఫారా) చెల్లించి, మిస్తహ్ పోషణాభారాన్ని మునుపటి మాదిరిగానే స్వీకరించారు. (ఫత్‌హుల్ ఖదీర్, ఇబ్నె కసీర్)

اِنَّ الَّذِيْنَ يَرْمُوْنَ الْمُحْصَنٰتِ الْغٰفِلٰتِ الْمُؤْمِنٰتِ لُعِنُوْا
فِى الدُّنْيَا وَالْاٰخِرَةِ ۪ وَلَهُمْ عَذَابٌ عَظِيْمٌ ﴿٢٣﴾

**23** సౌశీల్యవతులుగా ఉన్న, ఏ పాపం ఎరుగని విశ్వసించిన స్త్రీలపై అపనింద మోపేవారు ఇహపరాలలో శపించబడ్డారు. వారి కోసం చాలా పెద్ద శిక్ష ఉంది.[21]

يَّوْمَ تَشْهَدُ عَلَيْهِمْ اَلْسِنَتُهُمْ وَاَيْدِيْهِمْ وَاَرْجُلُهُمْ بِمَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿٢٤﴾

**24** ఆ రోజు వారి నోళ్లూ, వారి కాళ్లూ చేతులు స్వయంగా వారి చేష్టలను గురించి సాక్ష్యమిస్తాయి.[22]

يَوْمَئِذٍ يُّوَفِّيْهِمُ اللّٰهُ دِيْنَهُمُ الْحَقَّ وَيَعْلَمُوْنَ اَنَّ اللّٰهَ هُوَ الْحَقُّ
الْمُبِيْنُ ﴿٢٥﴾

**25** ఆ రోజు అల్లాహ్ వారికి న్యాయ బద్ధంగా పూర్తి ప్రతిఫలాన్ని (శిక్షను) ఇస్తాడు. అప్పుడు అల్లాహ్‌యే సత్యమనీ, (ఆయనే సత్యాన్ని) స్పష్టపరచేవాడనీ వారు తెలుసుకుంటారు.

اَلْخَبِيْثٰتُ لِلْخَبِيْثِيْنَ وَالْخَبِيْثُوْنَ لِلْخَبِيْثٰتِ ۚ وَالطَّيِّبٰتُ لِلطَّيِّبِيْنَ
وَالطَّيِّبُوْنَ لِلطَّيِّبٰتِ ۚ اُولٰٓئِكَ مُبَرَّءُوْنَ مِمَّا يَقُوْلُوْنَ ۗ

**26** అపవిత్ర స్త్రీలు అపవిత్ర పురుషులకు తగినవారు. అపవిత్ర పురుషులు అపవిత్ర స్త్రీలకు తగినవారు. (అలాగే) పవిత్ర స్త్రీలు పవిత్ర పురుషులకు తగినవారు. పవిత్ర పురుషులు పవిత్ర స్త్రీలకు తగినవారు.[23] అలాంటి పవిత్రుల గురించి వారు

21. ఈ ఆయతు హజ్రత్ ఆయిషా (ర.అన్హా) గారిని, మహాప్రవక్త (స) గారి ఇతర సతీమణులను దృష్టిలో ఉంచుకుని అవతరించిందని, అందువల్ల దీనిని ప్రవక్త సతీమణులకే ప్రత్యేకించాలని, ఇందులో వారిపై అభాండాలు మోపేవారికి విధించబడే శిక్ష గురించి వివరించబడిందని, అలాంటి నీచులకు పశ్చాత్తాపం చెందే అవకాశం కూడా ఉండదని కొంతమంది వ్యాఖ్యాతలు అభిప్రాయపడ్డారు.

మరి కొంతమంది వ్యాఖ్యాతలు దీన్ని 'సర్వసామాన్యం'గా భావించారు. అంటే ఇలాంటి అపనింద మోపినవారు ముస్లింలై ఉండి, వారు గనక సాక్షుల్ని తేలేకపోతే షరీయతు సూచించినట్లుగా వారికి (80 కొరడా దెబ్బల) శిక్ష విధించాలి. ఈ శిక్షే వారికి శాపం. ఒకవేళ ఈ అపనిందను మోపినవారు అవిశ్వాసులు అయితే విషయం సుస్పష్టం. అలాంటివారు ఇహలోకంలోనూ, పరలోకంలోనూ శపించబడినవారు. దైవకారుణ్యానికి దూరమైపోయినవారు.

22. దివ్య ఖుర్ఆన్‌లో ఇతరచోట్ల కూడా ఈ ప్రస్తావన వచ్చింది. హదీసులలో దీని గురించి మరింత వివరంగా వచ్చింది.

23. 'ఒక వ్యభిచారి వ్యభిచారిణిని తప్ప ఇతరులను వివాహమాడరాద'న్న ఆయతు లాంటిదే

لَهُمْ مَغْفِرَةٌ وَرِزْقٌ كَرِيمٌ ﴿٢٦﴾

(కపటులు) బొంకే మాటలతో వారి కెలాంటి సంబంధంలేదు. వారి కొరకు మన్నింపుతో పాటు గౌరవప్రదమైన ఉపాధి ఉంది.[24]

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَدْخُلُوا بُيُوتًا غَيْرَ بُيُوتِكُمْ حَتَّىٰ تَسْتَأْنِسُوا
وَتُسَلِّمُوا عَلَىٰ أَهْلِهَا ذَٰلِكُمْ خَيْرٌ لَكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُونَ ﴿٢٧﴾

**27** ఓ విశ్వాసులారా! మీరు మీ ఇళ్లల్లోకి తప్ప ఇతరుల ఇళ్లల్లోకి – వారి అనుమతి పొందనంతవరకూ, అక్కడున్న వారికి 'సలామ్' చేయనంతవరకూ – ప్రవేశించ కండి.[25] ఇదే మీ కొరకు మేలైన పద్ధతి. మీరు గుర్తుంచుకునేందుకుగాను (ఈ విధంగా బోధపరచబడింది).[26]

ఇది కూడా. చెడిన ఆడది చెడిన మగాడికే తగును. సౌశీల్యవతులైన స్త్రీలు నిష్కళంకి తులైన పురుషులకు తగినవారు. అశుద్ధులైన స్త్రీ పురుషులు మాత్రమే అశుద్ధాన్ని వెదజల్లుతారు. పరిశుద్ధతను అవలంబించే స్త్రీ పురుషులు నిత్యం సవ్యమైన భావాలను, సవ్యమైన ఆలోచనలనే కలిగి ఉంటారు. అశుద్ధత, అశ్లీలం, అపసవ్యతలకు వారు ఆమడ దూరాన ఉంటారు. మహాప్రవక్త సతీమణి అయిన హజ్రత్ ఆయిషా (ర.అన్హా) పవిత్రురాలనీ, చెడుభావాలు గల స్త్రీ పురుషులు మాత్రమే ఆమెపై బురదజల్లే ప్రయత్నం చేశారనీ, వారి దుష్ప్రచారంతో ఆమెకు ఎట్టి సంబంధం లేదని ఈ ఆయతు భావం.

24. గౌరవప్రదమైన ఉపాధి అంటే స్వర్గంలోని మధుర భక్ష్యాలన్నమాట. అవి విశ్వాసులకు స్వర్గంలో లభిస్తాయి.

25. వెనుకటి ఆయతులలో వ్యభిచారం, అపనింద, శిక్షల గురించి వచ్చింది. ఇక్కడ అల్లాహ్, ఇండ్లలో ప్రవేశించే పద్ధతిని విశదీకరిస్తున్నాడు. విచ్చలవిడిగా స్త్రీ పురుషులు కలసిపోరాదన్నది దీని ముఖ్యోద్దేశం. ఈ కలివిడితనమే నీతిబాహ్యతకు సోపానం అవుతుంది. ఇంట్లో ఉన్నవారెవరో మీకు తెలియనంతవరకూ, లోపల ఉన్నవారు మీకు అనుమతి ఇవ్వనంతవరకూ మీరు లోపలికి వెళ్ళకూడదు. ఈ ఆయతులో మొదట అనుమతి పొందాలనీ, తరువాత 'సలామ్'చేసి లోనికి వెళ్ళాలని ఉంది. అయితే హదీసు ప్రకారం మహాప్రవక్త(స) మొదట సలామ్ చేసేవారు. తరువాత 'ఇంట్లోకి రావచ్చునా?' అంటూ అనుమతి కోరేవారు. అలాగే ఆయన (స) ఎవరి ఇంటికైనా వెళ్ళినప్పుడు మూడుసార్లు అనుమతి కోరేవారు. లోపలి నుంచి సమాధానం రాకపోతే తిరిగి వెళ్ళిపోయేవారు. అనుమతి కోరే సమయంలో గుమ్మానికి ఎదురుగా కాకుండా కాస్త పక్కకు జరిగి నిలబడేవారు. తలుపు తెరచినప్పుడు ముఖాముఖీ కారాదన్నదే దీని ఉద్దేశం (సహీహ్ బుఖారీ – కితాబుల్ ఇస్తీజాన్; ముస్నదె అహ్మద్

**28** మరి మీకు అక్కడ ఎవరూ కనిపించకపోతే (అప్పటికీ) అనుమతి లేకుండా లోనికి ప్రవేశించకండి. తిరిగి వెళ్ళిపొమ్మని ఒకవేళ మీతో అనబడితే, మీరు (సంస్కార వంతుల్లా) తిరిగి వెళ్ళిపోండి. అదే మీ కొరకు ఎంతో పవిత్రమైనది. మీరు చేసేదంతా అల్లాహ్‌కు తెలుసు సుమా!

فَإِن لَّمْ تَجِدُوا فِيهَا أَحَدًا فَلَا تَدْخُلُوهَا حَتَّىٰ يُؤْذَنَ لَكُمْ وَإِن قِيلَ
لَكُمُ ارْجِعُوا فَارْجِعُوا هُوَ أَزْكَىٰ لَكُمْ وَاللَّهُ بِمَا تَعْمَلُونَ عَلِيمٌ ﴿٢٨﴾

**29** అయితే ఎవరూ నివసించని ఇండ్లలో, మీకు చెందిన ప్రయోజనకరమైన వస్తు సామగ్రి ఏదన్నా ఉన్నప్పుడు మీరు వాటిలోకి ప్రవేశిస్తే అందులో తప్పు లేదు.[27] మీరు బహిర్గతం చేసేదీ, గోప్యంగా ఉంచేదీ – అంతా అల్లాహ్‌కు తెలుసు.[28]

لَّيْسَ عَلَيْكُمْ جُنَاحٌ أَن تَدْخُلُوا بُيُوتًا غَيْرَ مَسْكُونَةٍ فِيهَا مَتَاعٌ لَّكُمْ
وَاللَّهُ يَعْلَمُ مَا تُبْدُونَ وَمَا تَكْتُمُونَ ﴿٢٩﴾

– 3/138; అబూ దావూద్ – కితాబుల్ ఆదాబ్). అలాగే గుమ్మం దగ్గర నిలబడి ఇంటిలోపలికి తొంగి చూడటాన్ని కూడా ఆయన (స) గట్టిగా వారించారు. ఒకవేళ ఎవరయినా గాని అలా తొంగిచూస్తుంటే వారి కన్ను పగుల గొట్టినా పాపం కాదని ఆయన (స) తెలిపారు (బుఖారీ – కితాబుద్దియాత్; ముస్లిం – కితాబుల్ ఆదాబ్). ఇంటిలోపల ఉన్నవారు, "ఎవరూ?" అని ప్రశ్నించినప్పుడు "నేను. నేనే" అని సమాధానమివ్వటం కూడా వాంఛనీయం కాదని మహాప్రవక్త (స) చెప్పారు. నేను ఫలానా వ్యక్తిని అంటూ పేరు, తదితర వివరాలు చెప్పాలి (సహీహ్ బుఖారీ–కితాబుల్ ఇస్తీజాన్; ముస్లిం–కితాబుల్ ఆదాబ్; అబూ దావూద్–కితాబుల్ అదబ్).

26. అంటే ఇకమీదట మీరు ఈ మర్యాదలను పాటించాలి. అనుమతి పొంది, సలామ్ చేసి మరీ ఇండ్లలోకి వెళ్ళాలి. ఇదే సంస్కారం.

27. ఇంతకీ అనుమతి పొందకుండా ప్రవేశించవలసిన ఆ ఇళ్లు ఏవి? కేవలం అతిధుల కోసం ప్రత్యేకంగా కేటాయించబడిన విశ్రాంతి గదులు, ఔట్ హౌస్‌లు అని కొందరు అభిప్రాయపడ్డారు. అలాంటి అతిధి గృహాలలో ప్రవేశానికి తొలిసారి ఇంటి యజమాని అనుమతి పొందితే చాలు. మరి కొంతమంది అభిప్రాయం ప్రకారం బాటసారుల కోసం నిర్మించే సత్రాలు, విశ్రాంతి నిలయాలు ఈ కోవలోకి వస్తాయి. **'మతావున్'** ( مَتَاعٌ ) అంటే లాభం, ప్రయోజనం అని అర్థం. మీ ప్రయోజనం కోసం ఉద్దేశించిన గృహాలు అని పై ఆయతుకు భావం.

**30** (ఓ ప్రవక్తా!) ముస్లిం పురుషులు తమ చూపులను క్రిందికి ఉంచాలనీ,[29] వారు తమ మర్మస్థానాలను కాపాడుకోవాలనీ,[30] అది వారికొరకు పవిత్రమైనదని వారితో చెప్పు. వారు చేసేదంతా అల్లాహ్‌కు తెలుసు.

قُلْ لِّلْمُؤْمِنِيْنَ يَغُضُّوْا مِنْ اَبْصَارِهِمْ وَيَحْفَظُوْا فُرُوْجَهُمْ ذٰلِكَ اَزْكٰى لَهُمْ اِنَّ اللّٰهَ خَبِيْرٌۢ بِمَا يَصْنَعُوْنَ ۳۰

**31** (ఓ ప్రవక్తా!) ముస్లిం స్త్రీలు తమ చూపులను క్రిందికి ఉంచాలనీ, తమ మర్మస్థానాలను రక్షించుకోవాలనీ,[31]

وَقُلْ لِّلْمُؤْمِنٰتِ يَغْضُضْنَ مِنْ اَبْصَارِهِنَّ وَيَحْفَظْنَ فُرُوْجَهُنَّ وَلَا يُبْدِيْنَ زِيْنَتَهُنَّ اِلَّا مَا ظَهَرَ مِنْهَا وَلْيَضْرِبْنَ بِخُمُرِهِنَّ عَلٰى

28. ఇతరుల ఇండ్లలోనికి ప్రవేశించే సమయంలో ప్రస్తావిత మర్యాదలను, నియమ నిబంధనలను పాటించని వారికి ఇందులో హెచ్చరిక ఉంది.

29. ఇతరుల ఇండ్లలోనికి వెళ్ళడానికి అనుమతి పొందమని ఆదేశించటంతోపాటే చూపులను క్రిందికి ఉంచాలనీ (లేక చూపులను మరల్చుకోవాలని) కూడా ఆజ్ఞాపించ బడింది. ఎందుకంటే దురుద్దేశంతో కూడిన చూపులే నీతిబాహ్యతకు ద్వారం తెరుస్తాయి.

30. మర్మస్థానాలను కాపాడుకోవటమంటే వాటిని ధర్మసమ్మతమైన మార్గంలో మాత్రమే ఉపయోగించాలి. లైంగిక వాంఛలు సహజమైనవి. వాటి పరిపూర్తి కోసం ఇస్లామీయ షరీయతు కొన్ని నియమాలను, కట్టుబాట్లను నిర్దేశించింది. వైవాహిక వ్యవస్థను ప్రతిపాదించింది. కాబట్టి ఇస్లాం సూచించిన రీతిలోనే లైంగిక కోర్కెలు తీర్చుకోవాలి. అలాగే మర్మాంగాలు ఎవరికీ కనబడకుండా ఉండేలా సంస్కారవంతమైన రీతిలో దుస్తులు ధరించాలి. అర్ధ నగ్న దుస్తులు ధరించరాదు.

31. చూపుల్ని క్రిందికి దించటం, శీలాన్ని కాపాడుకోవటం గురించి మగవారికి, ఆడవారికి వేర్వేరుగా ఆదేశించటాన్ని బట్టి ఈ విషయం ఎంత ముఖ్యమైనదో అర్థమవుతోంది. సమాజంలో సౌశీల్యం, పారిశుద్ధ్యాలు వర్థిల్లాలంటే ఈ రెండు విషయాల పట్ల సభ్యసమాజ సభ్యులు చాలా శ్రద్ధ వహించవలసి ఉంటుంది. చెడు చూపు వ్యభిచారానికి తొలి మెట్టు వంటిది. చంచలంగా చూపు కలిపే దురలవాటుకు మగవాళ్ళు దూరంగా ఉండటం ఎంత అవసరమో, ఆడవాళ్లు దూరంగా ఉండటం కూడా అంతే అవసరం. అయితే దురుద్దేశం లేకుండా స్త్రీలు షరీయతు పరిధిలో ఉంటూ ఏవైనా పురుషుల ప్రత్యేక సామూహిక విన్యాసాలను చూస్తే తప్పులేదు. ఈ సందర్భంగా కొంతమంది విద్వాంసులు, హజ్రత్ ఆయిషా (ర.అన్హా) పండుగ రోజున నీగ్రో యువకుల విన్యాసాలను దైవప్రవక్త (స)తో కలసి తిలకించిన సంఘటనను ఉదాహరించారు (సహీహ్ బుఖారీ – కితాబుస్సలాత్).

جُيُوبِهِنَّ ۖ وَلَا يُبْدِينَ زِينَتَهُنَّ إِلَّا لِبُعُولَتِهِنَّ أَوْ آبَائِهِنَّ أَوْ آبَاءِ
بُعُولَتِهِنَّ أَوْ أَبْنَائِهِنَّ أَوْ أَبْنَاءِ بُعُولَتِهِنَّ أَوْ إِخْوَانِهِنَّ أَوْ بَنِي

బహిర్గతమై ఉండేది తప్ప[32] – తమ అలంకరణను బహిర్గతం చేయరాదనీ,[33] తమ వక్షస్థలాలపై ఓణీలు వేసుకోవాలనీ,[34] తమ భర్త[35] లేక తమ తండ్రి[36] లేక

32. **'బహిర్గతమయ్యేది'** అంటే – శరీరంలోని ఏ భాగాలను దాయటం, కప్పటం అసంభవమో ఆ భాగాలని అర్థం. ఉదాహరణకు : అరచేతులు, కళ్లు. ఎవరికయినా ఏదైనా వస్తువును ఇచ్చేటప్పుడు అరచేతులు కనబడతాయి. చేతికి ఉంగరం ఉంటే అదీ కనబడుతుంది. గోరింటాకు పూసుకుని ఉంటే అది కూడా కనబడుతుంది. అలాగే గోషాలో ఉండి స్త్రీలు బయట తిరిగినా, సంభాషించినా కళ్లు ఎలాగూ కనిపిస్తాయి. కళ్లలో పెట్టుకునే కాటుక కూడా కానవస్తుంది. ఆ మాటకొస్తే స్త్రీ శరీరాచ్ఛాదన కోసం ఆపాదమస్తకం ధరించే 'బురఖా' కూడా ఒక 'అలంకారమే.' ఇలాంటి అలంకరణ వ్యక్తమవక తప్పదు. కాబట్టి ఇవి ఆక్షేపణీయంగా పరిగణించబడవు.

33. ఇక్కడ **'అలంకరణ'** అంటే దుస్తులు, ఆభరణాలు, తదితర అలంకార వస్తువులు. ఈ అలంకార వస్తువులు స్త్రీ అందాన్ని మరింత పెంచుతాయి. అయితే ఆమె తన భర్తకోసం అందంగా ముస్తాబు కావాలని తాకీదు చేయబడింది. ఆమె అందచందాలు ఆమె జీవిత భాగస్వామి అయిన భర్త కోసమేగాని అన్యుల కోసం కాదు. ఆభరణాలు, అలంకరణలు సయితం ఇతరుల ముందు ప్రదర్శించరాదని చెప్పిన ఇస్లాం స్త్రీ విచ్చలవిడిగా తన అంగాంగాలను, వంపు సొంపులను ప్రదర్శించడానికి ఎలా అంగీకరిస్తుంది? ఈ రకమయిన ప్రదర్శన నిషిద్ధం (హరామ్)గా పరిగణించబడుతుంది.

34. ఓణీలు, పైటల ద్వారా స్త్రీలు తమ తలభాగాన్ని, మెడభాగాన్ని, వక్షోజాలను కప్పిఉంచాలి. ఈ శరీర భాగాలు కూడా పైకి కనబడకూడదు.

35. అయితే కొంతమంది ముందు ఆమె పరదా పాటించనవసరం లేదు. వారిలో అందరికన్నా ముందు భర్త పేరు ప్రస్తావించబడింది. ఎందుకంటే స్త్రీ సింగారం, అలంకరణలన్నీ అసలు భర్తకోసమే. ఆమె భర్తకోసం ఆమె శరీరమంతా ధర్మసమ్మతమే. భర్త తరువాత తండ్రి, భర్త తండ్రి (మామగారు), కొడుకులు, సవతికొడుకులు, సహోదరులు, సోదరుల కుమారులు, అక్కాచెల్లెళ్ళ కొడుకులు – వీరంతా 'మహ్రమ్' బంధువులు. అంటే వీళ్లతో స్త్రీ వివాహం శాశ్వతంగా నిషేధించబడింది. ఈ కోవకు చెందిన మగవారి ముందుకు ఆమె రావటంలో తప్పులేదు. దానివల్ల చెడు జనించే ఆస్కారం కూడా లేదు. ఈ సందర్భంగా మేనమామ, పినతండ్రి ప్రస్తావన రాలేదు. అయితే అత్యధిక మంది విద్వాంసుల దృష్టిలో వీరు కూడా మహ్రమ్ బంధువుల క్రిందికే వస్తారు. స్త్రీలు వీరి ముందు అలంకరణను ప్రదర్శించటంలోనూ ఎలాంటి

إِخْوَانِهِنَّ أَوْ بَنِيٓ أَخَوَاتِهِنَّ أَوْ نِسَآئِهِنَّ أَوْ مَا مَلَكَتْ أَيْمَانُهُنَّ
أَوِ التَّابِعِينَ غَيْرِ أُولِي الْإِرْبَةِ مِنَ الرِّجَالِ أَوِ الطِّفْلِ الَّذِينَ

తమ మామగారు లేక తమ కొడుకులు లేక తమ భర్త కొడుకులు లేక తమ సోదరులు లేక తమ సోదరుల కుమారులు లేక తమ అక్కాచెల్లెళ్ల కొడుకులు లేక తమతో కలిసిమెలిసి ఉండే స్త్రీలు,[37] లేక తమ

తప్పులేదు. అయితే మరికొంతమంది దృష్టిలో వీరు మహ్రమ్ బంధువుల క్రిందికి రారు (ఫత్‌హుల్ ఖదీర్).

36. **'తండ్రి'** అంటే కేవలం కన్నతండ్రి మాత్రమే కాదు; తాత, ముత్తాతలు, కన్నతల్లి తరఫు తాత, ముత్తాత కూడా ఈ నిషిద్ధ (మహ్రమ్) జాబితాలో ఉన్నారు. అలాగే భర్త తండ్రి (మామగారు)తో పాటు, అతని తండ్రి, తాతముత్తాత కూడా ఈ కోవలోకి వస్తారు. అలాగే కొడుకులు అంటే ఒక్క కన్నకొడుకులే గాక మనవళ్ళు, మునిమనవళ్ళు కూడా ఈ జాబితాలో చేరి ఉన్నారు. అలాగే సోదరుల, కుమారుల విషయంలో, సోదరీమణుల సంతానం విషయంలో కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది – ఇలాంటి పురుషుల ముందు స్త్రీలు పరదా పాటించనవసరం లేదు.

సోదర సోదరీమణుల్లో మూడు రకాల వారుంటారన్న విషయం గమనార్హం.

(1) సొంత సోదరసోదరీమణులు. వీరిని 'ఐనీ' అంటారు. అంటే ఒకే తల్లిదండ్రుల కడుపున పుట్టిన పిల్లలు.

(2) తల్లి తరఫు సోదరసోదరీమణులు. వీరిని 'అఖ్‌యాఫీ' అంటారు. అంటే తల్లి ఒక్కతేగాని వేర్వేరు తండ్రులకు పుట్టిన బిడ్డలు.

(3) తండ్రి తరఫు సోదర సోదరీమణులు. వీరిని 'అల్లాతీ' అంటారు. తండ్రి ఒక్కడే అయి ఉండి వేర్వేరు తల్లులకు పుట్టిన బిడ్డలు.

వీరందరికి కూడా పై ఆయతులోని సూత్రం వర్తిస్తుంది.

37. **'తమతో కలిసిమెలసి ఉండే స్త్రీలు'** అంటే ముస్లిం స్త్రీలు అని భావం. ముస్లిం స్త్రీలు ఒకరిముందు మరొకరు తమ అలంకరణను బహిర్గతం చేయవచ్చు. అయితే ఆ స్త్రీలు తమ భర్తల ముందు పరాయి స్త్రీ అందచందాలను, రూపురేఖలను, శారీరక స్వభావాన్ని గురించి ఎంత మాత్రం ప్రస్తావించరాదని గట్టిగా తాకీదు చేయబడింది.

అవిశ్వాస స్త్రీల ముందు కూడా ముస్లిం స్త్రీలు తమ సింగారాన్ని, అందచందాలను ప్రదర్శించకూడదు. హజ్రత్ ఉమర్ (రజి), హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (రజి), ముజాహిద్, ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్‌ల అభిప్రాయం కూడా ఇదే.

మరికొంతమంది విద్వాంసుల అభిప్రాయంలో 'కలసి మెలసి ఉండే స్త్రీలు' అంటే పొద్దస్తమానం వెంట ఉండే స్త్రీలు. ముఖ్యంగా పరిచారికలు, దాసీలు (బానిసరాళ్లు).

لَمْ يَظْهَرُوا عَلَىٰ عَوْرَاتِ النِّسَاءِ ۖ وَلَا يَضْرِبْنَ بِأَرْجُلِهِنَّ
لِيُعْلَمَ مَا يُخْفِينَ مِن زِينَتِهِنَّ ۚ وَتُوبُوا إِلَى اللَّهِ جَمِيعًا أَيُّهَ
الْمُؤْمِنُونَ لَعَلَّكُمْ تُفْلِحُونَ ﴿٣١﴾

బానిసలు[38] లేక ఇతరత్రా ఉద్దేశాలు లేకుండా తమకు లోబడి ఉన్న పురుష సేవకులు[39] లేక స్త్రీల గుప్త విషయాల గురించి ఇంకా తెలియని బాలురు[40] – వీళ్ల ఎదుట తప్ప ఇతరుల ఎదుట తమ అలంకరణలను (అందచందాలను) కనబడనివ్వకూడదనీ,[41] దాగివున్న తమ అలంకరణ ఇతరులకు తెలిసిపోయేలా తమ కాళ్ళను నేలపై కొడుతూ నడవరాదని[42] వారితో చెప్పు. ముస్లింలారా! మీరంతా

38. **'బానిసలు'** అంటే కేవలం బానిస స్త్రీలు అని కొందరు భావించారు. కేవలం బానిస పురుషులు అని మరికొందరు అభిప్రాయపడ్డారు. మరికొందరు 'ఇరువురూను' అని భావించారు. అయితే బానిస ముందు పరదా పాటించనవసరం లేదని హదీసులో స్పష్టంగా చెప్పబడింది (అబూ దావూద్ – కితాబుల్లిబాస్). ఈ 'బానిసలు' అన్న పదంలో ముస్లింబానిసలు, ముస్లిమేతర బానిసలు కూడా చేరి ఉన్నారని మరికొంత మంది వ్యాఖ్యానించారు.

39. అంటే కామవాంఛలేని, ఎలాంటి దురుద్దేశాలు లేని పురుష సేవకులు అన్నమాట. మతి స్థిమితం లేని వారు, మరీ అమాయకులు, నపుంసకులు, పండు ముదుసలులు కూడా ఈ కోవలోకి వస్తారని కొంతమంది పండితులు అభిప్రాయపడ్డారు. "దివ్య ఖుర్ఆన్ పేర్కొన్న గుణం ఏ ఏ పురుషుల్లో ఉందో వారంతా ఈ కోవలోకి వస్తారని, మిగిలిన వారికి ఇది వర్తించదని" ఇమామ్ షౌకానీ (రహ్మ.లై) వ్యాఖ్యానించారు.

40. అయితే ప్రాజ్ఞ వయస్సుకు చేరిన మగపిల్లలు, స్త్రీల అందచందాల గురించి ఆలోచించే స్థాయికి ఎదిగిన మగపిల్లలు ఈ పరిధిలోకి రారు. అలాంటి మగపిల్లలతో కూడా స్త్రీలు పరదా పాటించాల్సిందే.

41. **'అలంకరణలు'** అంటే దుస్తులు, ఆభరణాలు, ఇతర అలంకరణ వస్తువులు అని భావం. పైన పేర్కొనబడిన 'మహ్రమ్ బంధువుల' ముందు స్త్రీ తన అలంకారాన్ని బహిర్గతం చేయవచ్చు. ఇతరుల ముందు మాత్రం బహిర్గతం చేయకూడదు.

42. అంటే కాళ్లకు తొడిగివున్న అందియలు, మువ్వలు ఘల్లున మోగేలా, అందరి దృష్టిని ఆకట్టుకునేలా స్త్రీలు నడవరాదు. ఎత్తయిన శాండిల్స్ కూడా ఇందులోకి వస్తాయి. ఎందుకంటే వాటి ద్వారా కూడా టక్ టక్ అనే శబ్దం వస్తుంది. ఈ శబ్దం కాలి మువ్వల సవ్వడి కన్నా తక్కువేమీ ఉండదు. స్త్రీలు సుగంధద్రవ్యాలు పూసుకుని ఇంటి బయటకు వెళ్ళటం కూడా ధర్మసమ్మతం కాదు. ఈ విధంగా చేసే స్త్రీ చెడు

కలసి అల్లాహ్ సన్నిధిలో పశ్చాత్తాపం చెందండి. తద్వారా మీరు సాఫల్యం పొందవచ్చు.[43]

32 మీలో వివాహం కాకుండా ఉన్న స్త్రీ పురుషుల వివాహం చేయండి.[44] అలాగే మంచి నడవడికగల మీ బానిసల, బానిస

وَأَنكِحُوا الْأَيَامَىٰ مِنكُمْ وَالصَّالِحِينَ مِنْ عِبَادِكُمْ وَإِمَائِكُمْ إِن

నడతగల స్త్రీగా పరిగణించబడుతుంది. (తిర్మిజీ – ఇస్తీజాన్ అధ్యాయాలు; అబూ దావూద్ – కితాబుత్తరజ్జుల్).

43. 'పరదా' ఆజ్ఞల సందర్భంగా 'పశ్చాత్తాపం' గురించి ప్రస్తావించటం గమనించదగిన విషయం. ఇక్కడ అల్లాహ్ ఏం చెప్పదలచాడంటే, అజ్ఞాన కాలంలో జరిగిందేదో జరిగి పోయింది. ఇప్పుడు మీ వద్దకు 'జ్ఞానం' వచ్చేసింది. కాబట్టి పూర్వం జరిగిన దానిపై సంకల్పశుద్ధితో మీరు క్షమాపణ కోరుకుంటే మీరు క్షమించబడతారు. ఇక మీదట మాత్రం మీరు మా ఆదేశాలను ఖచ్చితంగా పాటించవలసి ఉంటుంది. మా ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటించినట్లయితే మీకు సాఫల్యం, మోక్షం సిద్ధిస్తాయి.

44. మూలంలో **'అయామా'** ( أَيَامَىٰ ) అన్న పదం వచ్చింది. ఇది "అయ్యిమ్"కు బహు వచనం. భర్తలేని స్త్రీని అయ్యిమ్ అని అంటారు. పెళ్లికాని స్త్రీలు, వితంతువులు, విడాకులు పొందిన స్త్రీలు అందరూ కూడా "అయామా" భావపరిధిలోకి వస్తారు. అంతేకాదు, భార్యలేని పురుషునికి కూడా ఈ పదం వర్తిస్తుంది. సంరక్షకులను ఉద్దేశించి ఇలా ఆజ్ఞాపించబడింది. 'వివాహం చేయండి' అని చెప్పబడింది– 'చేసుకోండి' అని కాదు. దీన్నిబట్టి విదితమయ్యేదేమిటంటే స్త్రీ తన సంరక్షకుని (వలీ) అనుమతి లేకుండా తనంతట తాను నికాహ్ చేసుకోజాలదు. హదీసుల ద్వారా కూడా ఈ విషయం రూఢీ అవుతోంది.

అలాగే, పై ఆయతులోని 'ఆజ్ఞ'ను దృష్టిలో పెట్టుకొని వివాహం (నికాహ్) చేసుకోవటం తప్పనిసరి (వాజిబ్) అని కొందరు ఈ ఆయతు ఆధారంగా వ్యాఖ్యానించారు. వివాహం చేసుకోవటం మంచిది (ముస్తహబ్) అని కొందరు పేర్కొన్నారు. అయితే పరిస్థితుల స్వరూపాన్ని బట్టి ఇది ఆయా వ్యక్తులకు వర్తిస్తుంది. కొందరి విషయంలో వివాహం సంప్రదాయం (సున్నతె ముఅక్కద) అయితే, మరికొందరి విషయంలో వివాహం తప్పనిసరి (వాజిబ్)గా పరిణమిస్తుంది. వివాహానికి పరిస్థితులు అనుకూలించని వారు వివాహం చేసుకోలేక పోయినంత మాత్రాన, అసలు పెళ్లీ గిళ్లీ అంతా అనవసరం అని కొట్టిపారేయటం మాత్రం సబబుకాదు. పైగా వివాహం అనే ఈ కట్టుబాటును తృణీకరించటం గర్హనీయం. ఎందుకంటే "నా సంప్రదాయం పట్ల వైముఖ్యం ప్రదర్శించే వాడు నా వాడు కాడు" అని మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) ప్రవచించారు. (బుఖారీ – నెం. 5063; ముస్లిం – నెం. 1020)

يَكُونُوا فُقَرَاءَ يُغْنِهِمُ اللَّهُ مِن فَضْلِهِ وَاللَّهُ وَاسِعٌ عَلِيمٌ ﴿٣٢﴾

స్త్రీల వివాహం కూడా జరిపించండి.[45] ఒకవేళ వారు పేదవారై ఉంటే అల్లాహ్ తన అనుగ్రహంతో వారిని ధనవంతులుగా చేస్తాడు.[46] అల్లాహ్ విశాల సంపన్నుడు, సమస్తమూ తెలిసినవాడు.

وَلْيَسْتَعْفِفِ الَّذِينَ لَا يَجِدُونَ نِكَاحًا حَتَّىٰ يُغْنِيَهُمُ اللَّهُ مِن
فَضْلِهِ وَالَّذِينَ يَبْتَغُونَ الْكِتَابَ مِمَّا مَلَكَتْ أَيْمَانُكُمْ فَكَاتِبُوهُمْ

**33** వివాహం చేసుకునే ఆర్థిక స్థోమత లేనివారు, అల్లాహ్ తన అనుగ్రహంతో తమకు స్థోమతను ప్రసాదించేవరకూ శీల శుద్ధతను పాటించాలి.[47] మీ బానిస లలో ఎవరయినా మీకేదైనా (సొమ్మును) ఇచ్చి, విడుదలకు సంబంధించిన లిఖిత పూర్వక ఒప్పందం (ముకాతబత్) మీతో

45. ఇక్కడ 'మంచి నడవడిక' అంటే విశ్వాసం (ఈమాన్) అని భావం. వివాహం చేసుకొమ్మని యజమానులు తమ బానిసలపై, బానిసరాళ్ళపై ఒత్తిడి తీసుకురాగలరా? ఈ విషయంలో ద్వంద్వాభిప్రాయం ఉంది. 'ఒత్తిడి' సమంజసం కాదని కొంతమంది భావిస్తున్నారు. కాని వివాహం చేసుకోకపోవటం వల్ల పరిస్థితి విషమించే అవకాశం ఉందని అనిపించినప్పుడు ఒత్తిడి తీసుకురావటం ధర్మసమ్మతమే. అన్యధా సమ్మతం కాదు (ఐసరుత్తఫాసీర్).

46. దీని భావం ఏమిటంటే కేవలం పేదరికం, ఆర్థిక ఇబ్బంది వివాహ మార్గంలో ప్రధాన అడ్డంకి కారాదు. బహుశా పెళ్ళయ్యాక అల్లాహ్ వారి ఆర్థిక ఇబ్బందుల్ని దూరం చేస్తాడేమో! బహుశా వివాహానంతరం వారు సంపన్నులు అవుతారేమో!! ముగ్గురు వ్యక్తులకు అల్లాహ్ తప్పకుండా సహాయపడతాడని హదీసు ద్వారా తెలుస్తోంది. 1. సౌశీల్యాన్ని పొందే ఉద్దేశంతో వివాహమాడినవాడు. 2. తన యజమానితో స్వేచ్ఛకు సంబంధించిన లిఖిత పూర్వకమైన ఒప్పందం (ముకాతబత్) చేసుకుని, దాన్ని నెరవేర్చటానికి చిత్తశుద్ధితో ప్రయత్నించేవాడు. 3. దైవమార్గంలో పోరాడేవాడు (తిర్మిజీ – జిహాద్ మహిమల అధ్యాయాలు).

47. వివాహం చేసుకునేందుకు పరిస్థితులు అనుకూలించేంత వరకూ ఆత్మ నిగ్రహం కోసం నఫిల్ ఉపవాసాలు పాటించాలని హదీసులో చెప్పబడింది. "ఓ నవయువకు ల్లారా! మీలో పెళ్ళి చేసుకునే శక్తి (స్థోమత) గలవారు పెళ్లి చేసుకోవాలి. ఎందుకంటే చూపుల్ని, మర్మాంగాలను కాపాడుకోవటానికి ఇది ఉత్తమం. ఒకవేళ నికాహ్ (పెళ్లి) చేసుకునే స్థోమత లేని వారు (తరచూ) నఫిల్ ఉపవాసాలు పాటిస్తూ ఉండాలి. ఈ ఉపవాసాలు వారి లైంగిక కోర్కెల్ని అదుపులో ఉంచుతాయి" (బుఖారీ – కితాబుస్సౌమ్; ముస్లిం – కితాబున్నికాహ్).

إِنْ عَلِمْتُمْ فِيهِمْ خَيْرًا ۖ وَآتُوهُم مِّن مَّالِ اللَّهِ الَّذِي آتَاكُمْ ۚ وَلَا
تُكْرِهُوا فَتَيَاتِكُمْ عَلَى الْبِغَاءِ إِنْ أَرَدْنَ تَحَصُّنًا لِّتَبْتَغُوا عَرَضَ الْحَيٰوةِ

చేసుకోదలిస్తే – వారిలో మీకు మంచి తనం కానవచ్చిన పక్షంలో[48] – వారికి వ్రాతపత్రం వ్రాసి ఇవ్వండి. అల్లాహ్ మీకు ప్రసాదించిన ధనంలో నుంచి వారికీ కొంత ఇవ్వండి.[49] మీ బానిస స్త్రీలు శీల వతులుగా ఉండగోరినప్పుడు, మీరు మీ ప్రాపంచిక జీవితపు స్వలాభాల కోసం వాళ్ళను వేశ్యావృత్తికై బలవంతపెట్ట

48. స్వేచ్ఛకోసం తన యజమానితో వ్రాతపూర్వక ఒప్పందం చేసుకున్న బానిసను 'ముకాతబ్'గా వ్యవహరిస్తారు. అంటే "ఇంత పైకం చెల్లించి విడుదల పొందుతాను" అన్న షరతు ఆ ఒప్పందంలో లిఖించబడి ఉంటుంది. బానిస ఈ రకమయిన ప్రతిపాదనను తెచ్చినప్పుడు యజమాని అతని ప్రవర్తనను పరికించాలి. అతను తన ప్రతిపాదనలో చిత్తశుద్ధి గలవాడుగా కనిపిస్తే అతన్ని ప్రోత్సహించాలి. ఆ పైకాన్ని అతను కష్టపడి సంపాదించి, వాయిదాల పద్ధతిపై చెల్లించటంలో పూర్తి సహకారాన్ని అందజేయాలి. ఎందుకంటే ఇస్లాం సాధ్యమైనంతవరకు బానిసత్వ వ్యవస్థను నిర్మూలించగోరుతుంది. బానిసను విడుదల చేయటాన్ని చాలా గొప్ప పుణ్యకార్యంగా పేర్కొంది. కాకపోతే బానిస తన మాటకు కట్టుబడి ఉంటాడా? లేదా? అన్నది యజమాని అంచనా వేసుకోవాలి. యజమానులు తమ ముకాతబ్ బానిసల విడుదలను ప్రోత్సహించటాన్ని కొంతమంది పండితులు వాజిబ్ (తప్పనిసరి)గా భావించారు. మరికొందరు ఆ విధానాన్ని (వాజిబ్‌గా కాకుండా, ముస్తహబ్‌గా) అభిలషణీయమైనదిగా పరిగణించారు.

49. బానిసలపై ఇస్లాం చూపిన ఔదార్యానికి ఈ వాక్యం ఒక ప్రబల నిదర్శనం. బానిస తన యజమానితో ఒప్పందం (ముకాతబత్) చేసుకుని వాయిదాల పద్ధతిలో ఆ సొమ్మును చెల్లించటానికి తీవ్రంగా కృషిచేస్తున్నప్పుడు, యజమాని వేడుక చూస్తూ కూర్చోరాదు. బానిస శ్రమను చూసి వికటాట్టహాసం చేయకూడదు. పైగా ఆ ముకాతబ్ బానిస పట్ల కొంత సడలింపుల వైఖరిని అవలంబించాలి. చేతనైతే, దేవుడు తమకు ప్రసాదించిన సొమ్ములో కొంతభాగం బానిసకు ఆర్థిక సహాయంగా అందజేసి అతను, ఆ పైకాన్ని చెల్లించటంలో చేయూతనివ్వాలి. దేవుడు మీకు సిరిసంపదల్ని ప్రసాదించి మీపై కనికరించాడు. కనుక మీరు కూడా ఈ దయనీయవర్గంపై జాలిచూపి వారి హృదయాలను జయించండి అని అల్లాహ్ ఉపదేశిస్తున్నాడు. అందుకే ఆ పరమప్రభువు తౌబా సూరా (60వ ఆయతు)లో జకాత్‌కు సంబంధించిన 8 పద్దుల్లో మెడలను విడిపించటాన్ని కూడా చేర్చాడు. "మెడలను విడిపించటం" అంటే బానిసలను కట్టుబానిసత్వం నుంచి విముక్తిని కల్పించటం అని అర్థం. ఈ బృహత్తర కార్యం కోసం కూడా జకాత్ సొమ్మును చెల్లించవచ్చు.

كَندి.[50] ఒకవేళ ఎవరయినా వారిని (ఆ నీచమైన పని కోసం) బలవంతం చేస్తే, ఆ బలాత్కారం తరువాత అల్లాహ్ (ఆ అభాగినులను) క్షమించేవాడు, కనికరించే వాడు.[51]

الدُّنْيَا ۚ وَمَن يُكْرِههُّنَّ فَإِنَّ اللَّهَ مِن بَعْدِ إِكْرَاهِهِنَّ غَفُورٌ
رَّحِيمٌ ﴿٣٣﴾

**34** మేము మీ వద్దకు స్పష్టమైన ఆయతులను, మీకు పూర్వం గతించిన వారి ఉదాహరణలను, భయభక్తులు గల వారి కొరకు ఉపదేశాన్నీ పంపాము.

وَلَقَدْ أَنزَلْنَا إِلَيْكُمْ آيَاتٍ مُّبَيِّنَاتٍ وَمَثَلًا مِّنَ الَّذِينَ
خَلَوْا مِن قَبْلِكُمْ وَمَوْعِظَةً لِّلْمُتَّقِينَ ﴿٣٤﴾

**35** అల్లాహ్ ఆకాశాలకూ, భూమికి కాంతి.[52] ఆయన కాంతి ఒక గూటిని పోలి వున్నది. ఆ గూటిలో ఒక దీపం ఉంది. ఆ దీపం ఒక గాజు చిమ్నీలో ఉంది. ఆ గాజు చిమ్నీ మెరిసే నక్షత్రం మాదిరిగా ఉంది. ఆ దీపం శుభప్రదమైన ఒక జైతూను వృక్షం (నుండి తీసిన)

اللَّهُ نُورُ السَّمَاوَاتِ وَالْأَرْضِ ۚ مَثَلُ نُورِهِ كَمِشْكَاةٍ فِيهَا
مِصْبَاحٌ ۖ الْمِصْبَاحُ فِي زُجَاجَةٍ ۖ الزُّجَاجَةُ كَأَنَّهَا كَوْكَبٌ
دُرِّيٌّ يُوقَدُ مِن شَجَرَةٍ مُّبَارَكَةٍ زَيْتُونَةٍ لَّا شَرْقِيَّةٍ

50. అజ్ఞాన కాలంలో (ఇస్లాంకు పూర్వం) ప్రజలు తమ అధీనంలో వున్న బానిస యువతులను వేశ్యావృత్తికై పురమాయించి, డబ్బు సంపాయించేవారు. పాపం ఆ అబలలకు ఈ పాడుపని ఇష్టం లేకపోయినా చచ్చినట్టు చేసి ఆ కళంకాన్ని, అవమానాన్ని మోయవలసి వచ్చేది. అయితే పవిత్ర జీవితం గడపగోరే బానిసరాళ్లపై ఈ మేరకు ఒత్తిడి తీసుకురాకూడదని ఇస్లాం హెచ్చరించింది. అంటే వారు ఇష్టపూర్వకంగా వ్యభిచారం చేయదలిస్తే అట్టి పరిస్థితిలో చేయించవచ్చని దీని భావం ఎంతమాత్రం కాదు. పైగా చెడు అలవాట్లు ఉన్న బానిసరాళ్ల దిద్దుబాటు కోసం ప్రయత్నించాలని హదీసుల ద్వారా రూఢీ అవుతోంది. అసలు వ్యభిచారం అనేదే పరమ నీచకార్యం. ఆ నీచకార్యం ద్వారా సొమ్ము చేసుకోవటం మరింత పాపం. అందులోనూ బలవంతంగా బానిసరాళ్లతో ఆ పాడు పని చేయించటం మరింత నికృష్టమైన, పరమ జుగుప్సాకరమైన చేష్టగా పరిగణించబడుతుంది.

51. ఏ యజమాని అయినా తన దగ్గరవున్న బానిసరాళ్ళతో ఈ నీతిమాలిన పనిని చేయిస్తే ఆ పాపమంతా యజమాని నెత్తిన పడుతుంది. ఎందుకంటే ఇక్కడ బలాత్కారానికి ఒడిగట్టినవాడు యజమానే. మహనీయ ముహమ్మదు (సఅసం) వారు ఇలా ప్రబోధించారు: "నా అనుచర సమాజం వల్ల జరిగే పొరపాట్లు, మరపువల్ల జరిగే తప్పులు, బలవంతంగా చేయించబడే పనులు మన్నించబడతాయి."

(ఇబ్నె మాజా – కితాబుత్తలాఖ్)

وَّلَا غَرْبِيَّةٍ يَّكَادُ زَيْتُهَا يُضِيْٓءُ وَلَوْ لَمْ تَمْسَسْهُ نَارٌ نُوْرٌ عَلٰى نُوْرٍ
يَهْدِى اللّٰهُ لِنُوْرِهٖ مَنْ يَّشَآءُ وَيَضْرِبُ اللّٰهُ الْاَمْثَالَ لِلنَّاسِ
وَاللّٰهُ بِكُلِّ شَىْءٍ عَلِيْمٌ ﴿٣٥﴾

నూనెతో వెలిగించబడుతోంది. ఆ వృక్షం తూర్పుకూ చెందదు, పడమరకూ చెందదు; దాని నూనె – అగ్ని తగలకపోయినా – దానంతట అదే జ్వలిస్తున్నట్లు ఉంది. కాంతిపై కాంతి వుంది.[53] అల్లాహ్ తాను కోరిన వారికి తన కాంతి వైపు మార్గదర్శకత్వం వహిస్తాడు.[54] ప్రజలకు (విషయం అర్థం అవటానికి) ఈ ఉపమానాలను అల్లాహ్ విశదపరుస్తున్నాడు.[55] అల్లాహ్‌కు అన్ని విషయాలు క్షుణ్ణంగా తెలుసు.

52. అల్లాహ్‌యే గనక లేనట్లయితే భూమ్యాకాశాలలో వెలుగు ఉండేది కాదు. భూమ్యాకాశాలలో ఎవరికీ మార్గం లభించేది కాదు. భూమినీ, ఆకాశాలనూ జ్యోతిర్మయం చేసేవాడు ఆ అల్లాహ్‌యే. ఆయన గ్రంథం జ్యోతిర్మయం. ఆయన ప్రవక్త (తన గుణగణాల రీత్యా) ఒక జ్యోతి. ఆ రెండింటి ద్వారా అంధకారంలో కాంతిని పొందగలుగుతున్నాము. ఏవిధంగా ఒక దీపం, ఒక కరెంటు బల్బు ద్వారా మనిషి వెలుగును పొందుతున్నాడో అదేవిధంగా చీకటిమయమైన తన జీవితంలో దైవగ్రంథం, దైవప్రవక్త ద్వారా వెలుగును పొందుతున్నాడు. హదీసు ద్వారా కూడా అల్లాహ్ కాంతి అన్న సంగతి విదితమవుతోంది. "సకల స్తోత్రాలు నీకే తగును. భూమ్యాకాశాలకూ, వాటి మధ్యనున్న సమస్తానికీ నీవే కాంతివి" (బుఖారీ – బాబుత్తహజ్జుద్ బిల్లైల్; ముస్లిం – కితాబు సలాతిల్ ముసాఫిరీన్....). కాబట్టి అల్లాహ్ అస్థిత్వం కాంతిమంతం. ఆయన అడ్డుతెర కాంతిమంతం. ఆయన ప్రతి గోచర, అగోచరాల కాంతిని సృష్టించినవాడు. వాటిని ప్రసాదించేవాడు, వాటి వైపుకు దారి చూపేవాడు కేవలం అల్లాహ్ మాత్రమే (ఐసరుత్తఫాసీర్).

53. దైవభక్తి గల విశ్వాసి హృదయం ఎలా జ్యోతిర్మయం అయివుంటుందో చెప్పడానికి ఈ ఉపమానం ఇవ్వబడింది. అతని దేహం ఒక గూటి లాంటిది. అందులో ఉన్న దీపం అంటే అతని హృదయం. దైవంతో గల దృఢ సంబంధం వల్ల ఆ హృదయం దేదీప్యమానంగా ఉంది. స్వతఃస్సిద్ధంగా ఉన్న అతని జ్ఞానానికి దైవగ్రంథజ్ఞానం కూడా తోడవటంతో అది మరింత దేదీప్యమానం అవుతుంది. అయితే ఇదంతా దేవుని అధీనంలో ఉంది. ఆయన తాను కోరిన వారికే ఈ జ్యోతిని ప్రసాదిస్తాడు.

54. **'నూర్'** (కాంతి) అంటే విశ్వాసం (ఈమాన్) మరియు ఇస్లాం అని అర్థం. విశ్వాస కాంతిని పొందటానికి ఆరాటపడేవారికి అల్లాహ్ దాని వైపు మార్గం చూపుతాడు. దానివల్ల వారికోసం ప్రాపంచిక, పారలౌకిక ద్వారాలు తెరచుకుంటాయి.

55. ఈ ఉపమానం ద్వారా అల్లాహ్ సన్మార్గానికి అర్హులు ఎవరో స్పష్టం చేశాడు.

فِيْ بُيُوْتٍ اَذِنَ اللّٰهُ اَنْ تُرْفَعَ وَيُذْكَرَ فِيْهَا اسْمُهٗ يُسَبِّحُ لَهٗ فِيْهَا بِالْغُدُوِّ وَالْاٰصَالِ ﴿٣٦﴾

**36** ఏ గృహాల గౌరవ ప్రతిపత్తిని పెంచాలని, మరి వేటిలో తన నామస్మరణ చేయాలని అల్లాహ్ ఆజ్ఞాపించాడో[56] వాటిలో ఉదయం సాయంత్రం అల్లాహ్ పవిత్రతను కొనియాడుతుంటారు,[57]

56. ఇంతకుముందు చెప్పినట్లు అల్లాహ్ విశ్వాసి (మోమిన్) హృదయాన్ని, ఆ హృదయంలో ఉన్న విశ్వాసాన్ని, సన్మార్గ భాగ్యాన్ని, జ్ఞానాన్ని గాజు చిమ్నీలో వున్న దీపంగా అభివర్ణించాడు. ఆ దీపం స్వచ్ఛమైన, మేలిమి నూనెతో వెలుగొందుతున్నట్లుగా పేర్కొన్నాడు. ఇప్పుడు ఆ దీపం వెలిగే గృహం (మస్జిద్) గురించి చెప్పబడుతోంది.... ఆ పవిత్ర గృహాల గౌరవ ప్రతిష్ఠలు ఇనుమడించేలా ప్రవర్తించాలనీ, అవి నిత్యం భక్తులతో కళకళలాడుతూ ఉండాలని, ఆ ఆరాధనాలయాలలో అల్లాహ్ నామస్మరణ జరుగుతూ ఉండాలని ఇక్కడ చెప్పబడింది. భూమండలంలో అల్లాహ్‌కు అత్యంత ప్రియమైనవి మస్జిదులు. మస్జిదుల ఉన్నతికి పాటుపడాలి, గౌరవప్రతిపత్తుల్ని కాపాడాలి అంటే అర్థం ఎత్తయిన కట్టడాలను నిర్మించాలనీ, గొప్ప మీనార్లు ప్రతిష్ఠించాలని, విద్యుద్దీపాలతో అలంకరించాలని కాదు. దీని అసలు భావం ఏమిటంటే ఈ దైవ గృహాలను అన్ని రకాల మలినాల నుంచి పవిత్రంగా ఉంచాలి. వ్యర్థ విషయాలు, అనుచితమైన మాటలకు అక్కడ తావు కల్పించరాదు. ప్రాపంచిక స్వలాభాల కోసం, క్రయవిక్రయాల కోసం మస్జిదులను వేదికలుగా మార్చుకోకూడదు. ఎందుకంటే మస్జిదులు దైవారాధన కోసం ఉద్దేశించినవి. అక్కడ దైవారాధన జరగాలి. ధర్మోన్నతికి సంబంధించిన విషయాలు చర్చించాలి. ప్రజలకు ధార్మిక శిక్షణ ఇవ్వాలి. ధార్మిక సమావేశాలు జరపవచ్చు. "మస్జిదులు అల్లాహ్ కొరకు ఉద్దేశించినవి. కనుక వాటిలో అల్లాహ్‌తో పాటు వేరొకరిని మొరపెట్టుకోకండి" (జిన్ – 18) అన్న ఆదేశం ఈ సందర్భంగా గమనించదగినది.

అలాగే మస్జిదులలో సాధ్యమైనంతవరకు నిరాడంబరతను పాటించాలి. పటిష్టమైన కట్టడాలను నిర్మించటంలో తప్పులేదు గాని ఆర్భాటాలకు, అట్టహాసాలకు మాత్రం ఆస్కారమివ్వకూడదు. మస్జిదులను ఆకాశ హర్మ్యాలుగా, వైభవోపేతమైన ప్రాసాదాలుగా నిర్మించి ఖరీదైన నగిషీలతో ముస్తాబు చేయరాదని తాకీదు చేయబడింది. ఒకవేళ అలాంటి ఆడంబరాలకు పోతే అది ప్రళయదినం సమీపించిందనటానికి ఆనవాలని ఒక హదీసులో ఉంది (అబూ దావూద్ – కితాబుస్సలాత్....)

57. అల్లాహ్ పవిత్రతను కొనియాడటమంటే నమాజ్ చేయటమని భావం. **'ఆసాలున్'** ( آصال ) అనేది **'అసీల్'** అనే పదానికి బహువచనం. సాయంత్రం అన్న భావంలో ఈ పద ప్రయోగం జరిగింది. విశ్వాసుల హృదయాలు ఈమాన్ మరియు

رِجَالٌ لَّا تُلْهِيهِمْ تِجَارَةٌ وَلَا بَيْعٌ عَن ذِكْرِ اللَّهِ وَإِقَامِ الصَّلَوٰةِ
وَإِيتَاءِ الزَّكَوٰةِ ۙ يَخَافُونَ يَوْمًا تَتَقَلَّبُ فِيهِ الْقُلُوبُ
وَالْأَبْصَارُ ﴿٣٧﴾

**37** (కొందరు) పురుషులు.[58] వారికి వర్తకంగానీ, క్రయవిక్రయాలుగానీ అల్లాహ్ నామ స్మరణ, నమాజు స్థాపన, జకాత్ చెల్లింపు విషయంలో పరధ్యానానికి లోను చేయలేవు. ఏ రోజున హృదయాలు తలక్రిందులై, కనుగుడ్లు తేలిపోతాయో[59] దానికి వారు భయపడుతూ ఉంటారు.

لِيَجْزِيَهُمُ اللَّهُ أَحْسَنَ مَا عَمِلُوا وَيَزِيدَهُم مِّن فَضْلِهِ ۗ وَاللَّهُ يَرْزُقُ
مَن يَشَاءُ بِغَيْرِ حِسَابٍ ﴿٣٨﴾

**38** తమ సత్కార్యాలకు అల్లాహ్ ఉత్తమ ప్రతిఫలం ఇవ్వటానికి, అల్లాహ్ తన కృపతో మరింత అధికంగా వొసగటానికి (వారు ఈ విధంగా మసలుకుంటారు). అల్లాహ్ తాను తలచిన వారికి లెక్క లేనంత ఉపాధిని ప్రసాదిస్తాడు.[60]

సన్మార్గంతో దేదీప్యమానంగా ఉంటాయి. వారు ఉదయం సాయంత్రం మస్జిదులలో అల్లాహ్ ప్రీతికోసం నమాజులు చేస్తారు. కడుదీనంగా అల్లాహ్‌ను వేడుకుంటారు.

58. స్త్రీలు కూడా మస్జిదులకు వెళ్ళి నమాజు చేయవచ్చు. వారు ఎంతో నిరాడంబరంగా, పరదా నియమాలను పాటిస్తూ మరీ వెళ్ళాలి. మస్జిదులకు వెళ్ళే సమయంలో సుగంధ ద్రవ్యాలు పూసుకోరాదు. మహాప్రవక్త (సఅసం) కాలంలో కూడా మహిళలు మస్జిదులకు వెళ్ళి నమాజు చేసేవారు. అయితే వారు ఇండ్లలో నమాజ్ చేయటం ఉత్తమం. ఈ ఆయతు ద్వారా కూడా ఆ విషయాన్ని రుజువు చేయటం జరిగింది. హదీసులో కూడా ఈ విషయమే చెప్పబడింది. (అబూదావూద్ – కితాబుస్సలాత్; ముస్నదె అహ్మద్ – 6/297, 301)

59. అంటే ఆనాటి పరిస్థితి అంత భయంకరంగా ఉంటుంది. ఖుర్‌ఆన్‌లో మరో చోట ఇలా అనబడింది : (ఓ ప్రవక్తా!) దగ్గరపడిన ఆ రోజు (ప్రళయదినం) ను గురించి వారిని హెచ్చరించు. అప్పుడు గుండెలు గొంతు దాకా వచ్చేస్తాయి. ప్రజలు దుఃఖంలో మునిగి ఉంటారు" (మోమిన్ – 18). ఆరంభంలో విశ్వాసుల, అవిశ్వాసుల – అందరి పరిస్థితి ఇలాగే ఉంటుంది.

60. తీర్పుదినాన విశ్వాసులకు వారి సదాచరణకుగాను ఎన్నో రెట్ల పుణ్యఫలం ఇవ్వబడు తుంది. మరి కొంతమందైతే అలవోకగా స్వర్గంలో ప్రవేశిస్తారు. ఆ స్వర్గంలో ఉండే భాగ్యాల గురించి వర్ణించటానికి మాటలు చాలవు. అల్లాహ్ ఉపాధి ప్రదాతలలోకెల్లా శ్రేష్ఠుడు.

وَالَّذِينَ كَفَرُوٓا أَعْمَالُهُمْ كَسَرَابٍۭ بِقِيعَةٍ يَحْسَبُهُ الظَّمْـَٔانُ
مَآءً حَتَّىٰٓ إِذَا جَآءَهُۥ لَمْ يَجِدْهُ شَيْـًٔا وَوَجَدَ اللَّهَ عِندَهُۥ
فَوَفَّىٰهُ حِسَابَهُۥ ۗ وَاللَّهُ سَرِيعُ الْحِسَابِ ﴿٣٩﴾

**39** అవిశ్వాసుల కర్మల ఉపమానం చదునైన ఎడారి ప్రదేశంలో మెరిసే ఎండమావి లాంటిది. దప్పిక గొన్నవాడు దూరం నుంచి చూసి దాన్ని నీరని భ్రమ చెందుతాడు. తీరా దాని దగ్గరకు వెళితే అక్కడ ఏమీ ఉండదు. అయితే అతనక్కడ అల్లాహ్‌ను పొందుతాడు. ఆయన అక్కడి కక్కడే అతని లెక్కను తేల్చివేస్తాడు.[61] అల్లాహ్ లెక్క తీసుకోవటంలో మహా శీఘ్రగామి.

أَوْ كَظُلُمَٰتٍ فِى بَحْرٍ لُّجِّىٍّ يَغْشَىٰهُ مَوْجٌ مِّن فَوْقِهِۦ مَوْجٌ مِّن فَوْقِهِۦ
سَحَابٌ ۚ ظُلُمَٰتٌۢ بَعْضُهَا فَوْقَ بَعْضٍ إِذَآ أَخْرَجَ يَدَهُۥ لَمْ يَكَدْ
يَرَىٰهَا ۗ وَمَن لَّمْ يَجْعَلِ اللَّهُ لَهُۥ نُورًا فَمَا لَهُۥ مِن نُّورٍ ﴿٤٠﴾

**40** లేదా (వారి కర్మల ఉపమానం) లోతైన సముద్రపు (అట్టడుగున ఉన్న) చీకట్ల వంటిది. దానిపై అల, ఆపైన మరో అల కమ్ముకొని ఉంది. వాటిపై మేఘాలు ఆవరించి ఉన్నాయి. ఆ విధంగా చీకట్లు ఒకదానిపై ఒకటి (దట్టంగా) అలుముకుని ఉన్నాయి. ఎవరయినా తమ చేతిని బయటికి తీస్తే కానరాని పరిస్థితి అది![62]

61. **'కర్మలు'** అంటే అవిశ్వాసులు, ముష్రిక్కులు మంచిపనులు అని భావించి చేసే సత్కర్మలు. ఉదాహరణకు : దానధర్మాలు, బంధువుల పట్ల సద్వ్యవహారం, కాబా గృహ నిర్మాణం, హజ్ యాత్రీకులకు సేవలు చేయటం – ఇత్యాదివన్నీ ముష్రిక్కులకు దృష్టిలో సత్కార్యాలే. కాని విశ్వాసం లేకపోవటం వల్ల అవన్నీ వృథా అయిపోతాయి. తాము చేసే సత్కార్యాలకు పుణ్యఫలం లభిస్తుందని వారు అనుకుంటారు. కాని అవి వారిపట్ల ఎండమావులుగా పరిణమిస్తాయి. ఎండమావులు ఎడారి ప్రాంతాలలో, చదునైన ఇసుక మైదానాలలో కానవస్తాయి. అవి ఎండలో సూర్యకిరణాలకు నిగనిగా మెరుస్తూ, దూరం నుంచి ప్రవహించే చెరువుల్లా కనిపిస్తాయి. దగ్గరకు వెళితే ఇసుక తప్ప ఏమీ ఉండదు. అవిశ్వాసుల సత్కర్మలు కూడా ఇంతే. విశ్వాసం (ఈమాన్) లోపించటం వల్ల వారి కర్మలు 'బరువు'ను కోల్పోతాయి. కాబట్టి పుణ్యఫలం కూడా లభించదు. **'సరాబున్'** ( سَرَابٍ ) అంటే ఎండమావులు. **'ఖీఅతున్'** ( بِقِيعَةٍ ) అంటే నీరు నిలిచి ఉండే పల్లపు ప్రాంతం. చదునైన మైదానం.

62. ఇది రెండవ ఉదాహరణ. అవిశ్వాసుల సత్కర్మలు గాఢాంధకారంలో ఎవరికీ కాన రాకుండా పడివుంటాయి. అవిశ్వాసపు అంధకారం, అపమార్గపు అంధకారం,

| | |
|---|---|
| (యదార్థమేమిటంటే) అల్లాహ్ ఎవరికి కాంతిని వొసగడో అతనికి కాంతి అనేదే లభించదు.[63] | يَرٰىهَا ۗ وَمَنْ لَّمْ يَجْعَلِ اللّٰهُ لَهٗ نُوْرًا فَمَا لَهٗ مِنْ نُّوْرٍ ۝٤٠ |
| **41** భూమ్యాకాశాలలో వున్న సమస్త సృష్టితాలు, రెక్కలు చాచి[64] ఎగురుతున్న పక్షులూ అల్లాహ్ పవిత్రతను కొనియాడ టాన్ని నువ్వు చూడటం లేదా? వాటిలో ప్రతిదీ తన నమాజు విధానాన్ని, స్తోత్రాన్ని గురించి ఎరిగి ఉన్నది.[65] వారు (జనులు) చేసేదంతా అల్లాహ్‌కు తెలుసు.[66] | اَلَمْ تَرَ اَنَّ اللّٰهَ يُسَبِّحُ لَهٗ مَنْ فِى السَّمٰوٰتِ وَالْاَرْضِ وَالطَّيْرُ صٰٓفّٰتٍ ؕ كُلٌّ قَدْ عَلِمَ صَلَاتَهٗ وَتَسْبِيْحَهٗ ؕ وَاللّٰهُ عَلِيْمٌۢ بِمَا يَفْعَلُوْنَ ۝٤١ |

దైవధిక్కార అంధకారం, విశ్వాసంలో కల్తీ కారణంగా ఏర్పడిన అంధకారం, పరలోక ధిక్కరణా అంధకారం – ఇలా అంధకారాలన్నీ కలిసి వారి మంచిపనులను కనుమరుగు చేసేస్తాయి. అలాగే ఈ అంధకారాలు వారికి సన్మార్గంలో అవరోధంగా నిలుస్తాయి.

63. అంటే, వారికి ప్రపంచంలో ఈమాన్, ఇస్లాం వెలుగు ప్రాప్తించదు. పరలోకంలో కూడా విశ్వాసులకు లభించే జ్యోతికి వారు నోచుకోకుండా పోతారు.

64. భూమ్యాకాశాలలో వున్న సమస్త సృష్టితాలలో పక్షులు కూడా చేరివున్నప్పటికీ, పక్షుల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించటం గమనించదగిన విషయం. జంతువులలో పక్షులకు గల ప్రత్యేకత ఏమిటంటే అవి దైవ ప్రసాదితమైన శక్తితో భూమ్యాకాశాల మధ్య శూన్యంలో ఎగురుతాయి. అలా ఎగురుతూనే అవి దైవస్తోత్రం చేస్తాయి. ఇతర జంతు జాలానికి ఈ శక్తి లేదు. **'సాఫ్ఫాతున్'** (صٰٓفّٰتٍ) అంటే (తమ రెక్కలను) తెరిచిఉన్నవి అని అర్థం.

65. దైవారాధన ఎలా చేయాలో ప్రతి ప్రాణికీ అల్లాహ్ నేర్పాడు. ప్రతిదీ తనదైన పద్ధతిలో తన సృష్టికర్తను స్తుతిస్తూ ఉంది. ఇది కాకతాళీయం కాదు. వాస్తవానికి ఇది కూడా సర్వలోకాల ప్రభువైన అల్లాహ్ అసమాన శక్తికి ప్రతిరూపమే.

66. భూమండలంలోనూ, ఆకాశాలలోనూ ఉన్న సృష్టితాలలో ఎవరు తనను ఆరాధిస్తు న్నారో, ఎవరు ఆరాధించటంలేదో అల్లాహ్‌కు తెలుసు. ఈ వాక్యం మానవులకు, జిన్నులకు ఒక హెచ్చరిక లాంటిది. మానవులకు, జిన్నులకు దేవుడు తెలివితేటల్ని ఇచ్చాడు. స్వేచ్ఛాధికారం ఇచ్చాడు. ఉచితానుచితాలను పరికించే జ్ఞానం ఇచ్చాడు. అలాంటప్పుడు వారు పూర్తి చైతన్యంతో తమ ప్రభువును స్తుతించాల్సింది. కాని వారు ఈ ఆరాధన పట్ల అశ్రద్ధ వహిస్తున్నారు. మరోవైపు తమకంటే అల్పప్రాణులు రేయింబవళ్లు దైవస్తోత్రంలో నిమగ్నులై ఉంటే మనుషులు మాత్రం అహంకారంతో తమ ప్రభువు ఆరాధన పట్ల విముఖత చూపుతున్నారు. తమ ఈ నిర్లక్ష్యవైఖరిపై వారు నిలదీయబడటం ఖాయం.

**42** భూమ్యాకాశాల సార్వభౌమత్వం అల్లాహ్‌దే. (కడకు అంతా) అల్లాహ్ వైపుకే మరలవలసి ఉంది.[67]

وَلِلّٰهِ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ وَاِلَى اللّٰهِ الْمَصِيْرُ ﴿٤٢﴾

**43** అల్లాహ్ మేఘాలను నడిపించటాన్నీ, మరి వాటిని పరస్పరం కలపటాన్ని, ఆ తరువాత వాటిని ఒకదానిపై ఒకటి పొరలుపొరలుగా పేర్చటాన్ని నువ్వు గమనించటం లేదా? మరి వాటి మధ్య నుంచి వర్షం కురవటాన్ని నువ్వు చూస్తావు. మరి ఆయనే ఆకాశంలోని వడగండ్ల పర్వతాల నుంచి వడగండ్లను కురిపిస్తాడు.[68] తాను కోరినవారిపై వాటిని కురిపిస్తాడు, తాను కోరిన వారినుంచి వాటిని తొలగిస్తాడు.[69] మరి ఆ మేఘాల నుంచి వెలువడే మెరుపు తీగ కంటి చూపును పోగొట్టినట్లే ఉంటుంది.[70]

اَلَمْ تَرَ اَنَّ اللّٰهَ يُزْجِيْ سَحَابًا ثُمَّ يُؤَلِّفُ بَيْنَهٗ ثُمَّ يَجْعَلُهٗ رُكَامًا فَتَرَى
الْوَدْقَ يَخْرُجُ مِنْ خِلٰلِهٖ ۚ وَيُنَزِّلُ مِنَ السَّمَآءِ مِنْ جِبَالٍ فِيْهَا مِنْۢ
بَرَدٍ فَيُصِيْبُ بِهٖ مَنْ يَّشَآءُ وَيَصْرِفُهٗ عَنْ مَّنْ يَّشَآءُ ۗ يَكَادُ
سَنَا بَرْقِهٖ يَذْهَبُ بِالْاَبْصَارِ ﴿٤٣﴾

67. ఆయన అధికారానికి తిరుగు లేదు. ఆయనే అందరి ఆరాధ్య దైవం. ఆయన్ని వదలి వేరొకరిని పూజించటం సమ్మతం కాదు. అందరూ ఆయన వద్దకే మరలిపోవలసి ఉంది. అక్కడ ఆయన ప్రతి ఒక్కరి విషయంలో న్యాయసమ్మతంగా తీర్పు చేస్తాడు.

68. ఈ ఆయతుకు ఒక అర్థం ఇది : ఆకాశంలో వడగండ్ల కొండలు ఉన్నాయి. వాటినుంచే అల్లాహ్ వడగండ్లను కురిపిస్తుంటాడు (ఇబ్నె కసీర్). పైన ఆయతులో ఈ అనువాదమే చేయబడింది.

రెండో అర్థం ఇది : ఇక్కడ **'సమా'** (السَّمَآءِ) అంటే ఎత్తు అని భావం. **'జిబాల్'** ( جِبَالٍ ) అంటే కొండల్లాంటి పెద్ద పెద్ద ముక్కలు అని అర్థం. అంటే అల్లాహ్ ఆకాశం నుంచి వర్షాన్ని మాత్రమే కాదు, పెద్ద పెద్ద మంచు గడ్డలను కూడా కురిపిస్తాడు (ఫత్‌హుల్ ఖదీర్). లేక పర్వతాల్లాంటి మేఘాల నుంచి వడగండ్లను కురిపిస్తాడు అన్న భావం కూడా కావచ్చు.

69. ఆకాశం నుంచి దేవుడు కురిపించే వర్షం కొందరి విషయంలో 'కారుణ్యం'గానూ, మరికొందరి పాలిట శిక్షగానూ పరిణమిస్తుంది. ముఖ్యంగా వడగండ్ల వాన ఎవరిపై కురిసినా అది అక్కడి ప్రజలకు, పశువులకు, పంటలకు తీవ్రమైన నష్టం చేకూరుస్తుంది. అందుకే సదా అల్లాహ్‌ను ప్రార్థిస్తూ ఉండాలి–తమ కొరకు ప్రయోజనకరమైన వర్షాన్ని కురిపించమని!

70. చల్లని పవనాలు, చల్లని మేఘాల మధ్య పుట్టే మెరుపుతీగలో ఎంతశక్తి ఉందో చూడండి!

**44** అల్లాహ్ రేయింబవళ్ళను మారుస్తూ ఉంటాడు.[71] కళ్లున్న వారికి ఇందులో గొప్ప గుణపాఠం ఉంది.

يُقَلِّبُ اللّٰهُ الَّيْلَ وَالنَّهَارَ اِنَّ فِيْ ذٰلِكَ لَعِبْرَةً لِّاُولِي الْاَبْصَارِ ﴿۴۴﴾

**45** సంచరించే సమస్త ప్రాణులను అల్లాహ్ నీటితో సృజించాడు. వాటిలో కొన్ని తమ పొట్ట ఆధారంగా ప్రాకుతుండగా,[72] కొన్ని రెండు కాళ్ళపై నడుస్తున్నాయి.[73] మరి కొన్ని నాలుగు కాళ్లపై నడుస్తున్నాయి.[74] అల్లాహ్ తాను కోరిన దాన్ని సృజిస్తాడు.[75] నిశ్చయంగా అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.

وَاللّٰهُ خَلَقَ كُلَّ دَآبَّةٍ مِّنْ مَّآءٍ فَمِنْهُمْ مَّنْ يَّمْشِيْ عَلٰى بَطْنِهٖ وَمِنْهُمْ
مَّنْ يَّمْشِيْ عَلٰى رِجْلَيْنِ وَمِنْهُمْ مَّنْ يَّمْشِيْ عَلٰٓى اَرْبَعٍ يَخْلُقُ اللّٰهُ مَا
يَشَآءُ اِنَّ اللّٰهَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿۴۵﴾

**46** నిస్సందేహంగా మేము స్పష్టంగా విడమరచి చెప్పే సూచనలను అవతరింపజేశాము. అల్లాహ్ తాను కోరిన వారికి రుజుమార్గం చూపుతాడు.[76]

لَقَدْ اَنْزَلْنَآ اٰيٰتٍ مُّبَيِّنٰتٍ وَاللّٰهُ يَهْدِيْ مَنْ يَّشَآءُ اِلٰى
صِرَاطٍ مُّسْتَقِيْمٍ ﴿۴۶﴾

---

దాన్ని చూస్తుంటే కళ్లు పోయేటట్టే ఉంటుంది. ఇది కూడా దేవుని శక్తికి ప్రతీకే.

71. రేయింబవళ్ల పరిభ్రమణంలో కూడా హెచ్చుతగ్గులున్నాయి. కొంతకాలం పాటు రేయి చిన్నదిగా ఉంటే పగలు పెద్దదిగా ఉంటుంది. మరి కొంతకాలం రేయి పెద్దదిగా ఉంటే పగలు చిన్నదిగా ఉంటుంది. ఈ పెరుగుదల, తరుగుదలల వెనుక కూడా ఆ విశ్వప్రభువు ప్రమేయమే ఉంది. అలాగే ఒక్కోసారి ఆయన పట్టపగలే కారు మేఘాలను ఆకాశంలో దట్టంగా ఆవరింపజేసి పగటి వెలుగును తగ్గిస్తాడు. అలాగే రాత్రి పున్నమి వెన్నెల ద్వారా నలువైపులా కాంతిని విరజిమ్ముతాడు.

72. ఉదాహరణకు : పాములు, చేపలు, కీటకాలు మొదలగునవి.

73. మనుషులు, పక్షులు.

74. పశువులు, మృగాలు, తదితర జంతువులు.

75. దేవుడు సృష్టించిన జంతువులలో కొన్ని నాలుగుకన్నా ఎక్కువ పాదాలు కలవికూడా ఉన్నాయి. ఉదాహరణకు:పీతలు, సాలెపురుగులు, ఇంకా నేలపై ప్రాకే ఇతర పురుగులు.

76. **'స్పష్టంగా విడమరచి చెప్పే సూచనలు'** అంటే దివ్య ఖుర్ఆన్ అని భావం. అది మానవుని భౌతిక, ఆధ్యాత్మిక రంగాలన్నింటిలోనూ మార్గదర్శకత్వం వహిస్తుంది. "మేము గ్రంథంలో ఏ విషయాన్ని వివరించటంలోనూ ఎలాంటి కొరతా చేయలేదు."

**47** "మేము అల్లాహ్‌ను, ప్రవక్తను విశ్వసించాము, విధేయులమయ్యాము" అని వారంటారు. మరి ఆ తరువాత వారిలోని ఒక వర్గం వెనుతిరిగిపోతుంది. వారసలు విశ్వసించినవారే కారు.[77]

وَيَقُولُونَ آمَنَّا بِاللَّهِ وَبِالرَّسُولِ وَأَطَعْنَا ثُمَّ يَتَوَلَّىٰ فَرِيقٌ مِّنْهُم مِّن بَعْدِ ذَٰلِكَ ۚ وَمَا أُولَٰئِكَ بِالْمُؤْمِنِينَ ﴿٤٧﴾

**48** వారి మధ్య గల వివాదాలను పరిష్క రించటానికి అల్లాహ్‌వైపు, ఆయన ప్రవక్త వద్దకు రమ్మని వారిని పిలిచినప్పుడు కూడా వారిలోని ఒక వర్గం విముఖత చూపుతుంది.

وَإِذَا دُعُوا إِلَى اللَّهِ وَرَسُولِهِ لِيَحْكُمَ بَيْنَهُمْ إِذَا فَرِيقٌ مِّنْهُم مُّعْرِضُونَ ﴿٤٨﴾

**49** అయితే హక్కు తమకే లభిస్తుందను కున్నప్పుడు మాత్రం ఎంతో వినయంతో అతని వద్దకు వస్తారు.[78]

وَإِن يَكُن لَّهُمُ الْحَقُّ يَأْتُوا إِلَيْهِ مُذْعِنِينَ ﴿٤٩﴾

**50** ఏమిటీ, వారి హృదయాలలో రోగం ఉందా? లేక వారు సంశయంలో పడి ఊగిసలాడుతున్నారా? లేక అల్లాహ్, ఆయన ప్రవక్త తమకు అన్యాయం చేస్తారని వారికి భయం పట్టుకున్నదా? యదార్థానికి వారే అన్యాయపరులు.[79]

أَفِي قُلُوبِهِم مَّرَضٌ أَمِ ارْتَابُوا أَمْ يَخَافُونَ أَن يَحِيفَ اللَّهُ عَلَيْهِمْ وَرَسُولُهُ ۚ بَلْ أُولَٰئِكَ هُمُ الظَّالِمُونَ ﴿٥٠﴾

(అల్ అన్ ఆమ్ – 38). సన్మార్గ భాగ్యం ప్రాప్తించవలసిన వారికి ఆయన నిశిత దృష్టినీ, శుభాత్మను వొసగుతాడు. వాటిద్వారా వారు సునాయాసంగా సన్మార్గాన్ని పొందుతారు. సన్మార్గం అంటే ఎలాంటి వక్రత, గంద్రగోళం లేని స్పష్టమైన మార్గం. ఈ మార్గం మనిషిని అతని గమ్యస్థానమైన స్వర్గానికి చేరుస్తుంది.

77. వీరు కపటులు, నోటితో మాత్రం తాము విశ్వసించినట్లు ప్రకటించేవారు. కాని వారి ఆంతర్యాలలో తిరస్కారవైఖరి, వైరభావం తిష్ఠవేసి ఉండేది. పైన ఒక విధంగాను, లోపల మరో విధంగానూ ఉండేవారు. అందుకే తమను తాము విశ్వాసులమని వారు చెప్పుకున్నప్పటికీ, వారి విశ్వాసం (ఈమాన్) నమ్మశక్యం కానిదని చెప్పబడింది.

78. దైవప్రవక్త (సఅసం) న్యాయస్థానానికి ఏ కేసు వచ్చినా నిష్పక్షపాతంగా తీర్పు జరుగు తుందన్న సంగతి వారికి తెలుసు. అందుకే తమ మధ్య గల తగాదాలను దైవప్రవక్త

**51** అదే విశ్వసించినవారిని తమ మధ్య గల వివాదాలను పరిష్కరించటానికి అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త వద్దకు పిలిచినప్పుడు, "మేము విన్నాము, శిరసా వహించాము"[80] అని వారు అంటారు. సాఫల్యం పొందేవారు వారే.

إِنَّمَا كَانَ قَوْلَ الْمُؤْمِنِينَ إِذَا دُعُوا إِلَى اللَّهِ وَرَسُولِهِ لِيَحْكُمَ بَيْنَهُمْ أَن يَقُولُوا سَمِعْنَا وَأَطَعْنَا ۚ وَأُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ ٥١

**52** ఎవరు అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయత చూపుతారో, అల్లాహ్‌కు భయపడుతూ, ఆయన (శిక్షల) నుండి తమను కాపాడుకుంటారో వారే విజయం సాధించేవారు.[81]

وَمَن يُطِعِ اللَّهَ وَرَسُولَهُ وَيَخْشَ اللَّهَ وَيَتَّقْهِ فَأُولَٰئِكَ هُمُ الْفَائِزُونَ ٥٢

(స) వద్దకు తీసుకురావటానికి జంకేవారు. తీర్పు తమకు అనుకూలంగా వస్తుందన్న గట్టినమ్మకం ఉన్నప్పుడు మాత్రం నక్క వినయాన్ని ప్రదర్శిస్తూ వచ్చేవారు.

79. తీర్పు తమ పక్షానవచ్చే అవకాశం లేదని అనుకున్నప్పుడు దైవప్రవక్త (స) వద్దకు వచ్చే వారు కాదు. కపటుల ఈ వైముఖ్య ధోరణికి కారణాలేమై ఉంటాయి? వారి హృదయాలలో గూడుకట్టుకున్న కాపట్య రోగమే ఇందుకు ప్రధాన కారణమా? లేక ముహమ్మద్ (సఅసం) దైవప్రవక్త అన్న విషయంలో వారికేదన్నా సందేహం ఉందా? లేక దేవుడు మరియు దైవప్రవక్త (స) తమ హక్కును కాజేస్తారని వారు భయపడు తున్నారా? నిజానికి అన్యాయస్థులకే ఇలాంటి కుశంకలు ఉంటాయి. వారు స్వయంగా దుర్మార్గులవటం చేత వారి ఆలోచనలు కూడా పెడదారిన పోతున్నాయి. ఈ ఆయతు నేపథ్యంలో ఇమామ్ షౌకానీ ఇలా అంటున్నారు: తీర్పుకోసం న్యాయశీలుడు, ఖుర్ఆన్ హదీసుల జ్ఞానం గల రాజ్యాధికారి వద్దకో లేక న్యాయమూర్తి వద్దకో రమ్మని ఎవరినయినా పిలిచినప్పుడు విధిగా వెళ్ళాలి. ఒకవేళ న్యాయమూర్తి ధర్మావగాహన లేనివాడైతే అతని దగ్గరకు న్యాయం కోసం వెళ్ళనవసరం లేదు.

80. అవిశ్వాసుల, కపటుల వైఖరికి ప్రతిగా విశ్వాసుల నడవడిక ఎలా ఉంటుందో ఈ ఆయతులో చెప్పబడింది.

81. తమ వ్యవహారాలపై అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ఇచ్చే తీర్పులను సంతోషంగా స్వీకరించి, వాటిపై సంతృప్తి చెందేవారే వాస్తవానికి సాఫల్యానికి అర్హులు. పైగా వారు దైవాజ్ఞాబద్ధులై జీవితం గడుపుతారు. సతతం దైవానికి భయపడుతూ ఉంటారు. దైవాగ్రహానికి దూరంగా ఉంటూ ధర్మపరాయణతను అలవర్చుకుంటారు.

**53** "తమరు ఆజ్ఞాపించగానే బయలు దేరటానికి సిద్ధంగా ఉన్నాము" అని (కపటులు) అల్లాహ్‌పై గట్టిగా ప్రమాణం చేసి మరీ చెబుతారు.[82] "ప్రమాణాలు చేయకండి. మీ విధేయత (లోని చిత్తశుద్ధి) ఏ పాటిదో విదితమే.[83] మీ కార్యకలాపాల గురించి అల్లాహ్‌కు బాగా తెలుసు"[84] అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు.

وَاَقْسَمُوْا بِاللّٰهِ جَهْدَ اَيْمَانِهِمْ لَئِنْ اَمَرْتَهُمْ لَيَخْرُجُنَّ ۭ قُلْ لَّا تُقْسِمُوْا ۚ طَاعَةٌ مَّعْرُوْفَةٌ ۭ اِنَّ اللّٰهَ خَبِيْرٌۢ بِمَا تَعْمَلُوْنَ ۝٥٣

**54** (ఓ ప్రవక్తా! వారికి ఈ విధంగా) చెప్పు: "అల్లాహ్ ఆదేశాన్ని పాలించండి. దైవప్రవక్తను అనుసరించండి. ఒకవేళ మీరు గనక విముఖత చూపితే దైవ ప్రవక్తపై మోపబడిన కార్యభారం వరకే అతను బాధ్యుడు,[85] మీపై ఉన్న కర్తవ్య నిర్వహణకు మీరే సంజాయిషీ ఇచ్చుకో

قُلْ اَطِيْعُوا اللّٰهَ وَاَطِيْعُوا الرَّسُوْلَ ۚ فَاِنْ تَوَلَّوْا فَاِنَّمَا عَلَيْهِ مَا حُمِّلَ وَعَلَيْكُمْ مَّا حُمِّلْتُمْ ۭ وَاِنْ تُطِيْعُوْهُ تَهْتَدُوْا ۭ وَمَا عَلَى

82. కపటుల ఇంకొక లక్షణం ఇక్కడ ఎత్తిచూపబడింది. వారు మాట్లాడితే అబద్ధం చెబుతారు. కోతలు కోస్తారు. తాము చెప్పేది నిజమని నమ్మబలకటానికి చాలా ఉదారంగా ప్రమాణాలు చేస్తారు. ప్రతిన బూనుతారు. కాని తీరా గడ్డుకాలం వచ్చినప్పుడు సాకులు చెప్పి తప్పించుకుంటారు.

83. కపటుల కల్లబొల్లి కబుర్లకు దీటైన సమాధానం ఇది. మీరు పద్దాక ప్రతిజ్ఞలు చేయాల్సిన అవసరం లేదు. మీ విధేయతలోని 'నిజాయితీ' ఎవరికి తెలియదు గనక? మీలో ఏ పాటి చిత్తశుద్ధి ఉన్నా దాన్ని విపత్కర పరిస్థితిలో క్రియాత్మకంగా నిరూపించుకోండి. అంతేగాని ఊకదంపుడు ఉపన్యాసాలతో, వట్టి మాటలతో హోరెత్తించవలసిన అవసరం లేదు. పై వాక్యాన్ని కొందరు ఈ భావంలో అనువదించారు : నికార్సయిన ముస్లింలు ఎలా కల్లాకపటం లేకుండా ఆజ్ఞల్ని శిరసావహిస్తున్నారో చూసి వాళ్ళనుండి స్ఫూర్తి పొందండి (ఇబ్నె కసీర్).

84. మీ లోగుట్టును గురించి అల్లాహ్‌కు తెలియదని అనుకోకండి. ఎవరు నికార్సయిన విధేయులో, ఎవరు నయవంచకులో ఆయనకు పూర్తిగా తెలుసు. మనసులో విరోధభావాన్ని పెట్టుకుని, పైకి ప్రమాణాలు చేసినంత మాత్రాన మీరు రుజువర్తనులై పోరు. మీరు ఎవరికి మోసం చేసినా అల్లాహ్‌కు మాత్రం మోసం చేయలేరు. అల్లాహ్ గుండెల్లో దాగివున్న గుట్టును గురించి క్షుణ్ణంగా తెలిసినవాడు.

الرَّسُوْلِ اِلَّا الْبَلٰغُ الْمُبِيْنُ ﴿٥٤﴾

వలసి ఉంటుంది.[86] మీరు దైవప్రవక్త మాటను విన్నప్పుడే మీకు సన్మార్గం లభిస్తుంది.[87] విషయాన్ని స్పష్టంగా చేరవేయటం వరకే ప్రవక్త బాధ్యత (అని తెలుసుకోండి!")[88]

وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَ عَمِلُوا الصّٰلِحٰتِ
لَيَسْتَخْلِفَنَّهُمْ فِي الْاَرْضِ كَمَا اسْتَخْلَفَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ
وَلَيُمَكِّنَنَّ لَهُمْ دِيْنَهُمُ الَّذِي ارْتَضٰى لَهُمْ وَلَيُبَدِّلَنَّهُمْ مِّنْۢ بَعْدِ
خَوْفِهِمْ اَمْنًا يَعْبُدُوْنَنِيْ لَا يُشْرِكُوْنَ بِيْ شَيْـًٔا وَمَنْ كَفَرَ

**55** మీలో ఎవరు విశ్వసించి, మంచి పనులు చేశారో వారికి అల్లాహ్, వారి పూర్వీకులను భూమికి ప్రతినిధులుగా చేసినట్లుగానే వారికి కూడా తప్పకుండా ప్రాతినిధ్యం వొసగుతానని, తాను వారి కోసం సమ్మతించి ఆమోదించిన ధర్మాన్ని వారికొరకు పటిష్టం చేసి, దానికి స్థిరత్వాన్ని కల్పిస్తానని, వారికున్న భయాందోళనల స్థానే శాంతిభద్రతల స్థితిని కల్పిస్తానని వాగ్దానం చేసి ఉన్నాడు.[89] వారు నన్నే ఆరాధిస్తారు. నాకు సహవర్తులుగా

85. అంటే ధర్మ ప్రచారం చేయవలసిన బాధ్యతను మేము మా ప్రవక్తపై మోపాము. దాన్ని అతను సజావుగా నిర్వర్తిస్తున్నాడు.

86. అతని సందేశాన్ని ఆలకించి, దైవాన్ని, దైవప్రవక్తను విశ్వసించవలసిన బాధ్యత ఇక మీ మీద ఉంది. ఈ విషయంలో మీరు నిలదీయబడతారు.

87. ఎందుకంటే దైవప్రవక్త (సఅసం) సన్మార్గాన ఉన్నాడు. సన్మార్గం వైపు మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాడు. ఆ మార్గం స్వర్గానికి చేర్చేమార్గం.

88. అతని మాటను ఎవరు విన్నా వినకపోయినా – మా సందేశాన్ని హెచ్చుతగ్గులు లేకుండా మానవాళికి అందజేయటం వరకే దైవప్రవక్త బాధ్యత. ఈ విషయమే మరోచోట ఇలా అనబడింది : "(ఓ ప్రవక్తా!) మా ఆజ్ఞలను అందజెయ్యటం వరకే నీ కర్తవ్యం (ఎవరు విన్నా వినకపోయినా) ఆ లెక్క తీసుకోవటం మా పని." (అర్రాద్ – 40)

89. **'ఈ వాగ్దానాన్ని'** కొంతమంది వ్యాఖ్యాతలు దైవప్రవక్త సహచరులకు, మార్గదర్శక ఖలీఫాలకు మాత్రమే పరిమితం చేశారు. అయితే ఈ పరిమితికి సంబంధించి ఎలాంటి ఆధారమూ లేదు. దివ్య ఖుర్ఆన్‌లోని ఈ వాక్యాలు సర్వసామాన్యమైనవి. కాకపోతే

بَعۡدَ ذٰلِكَ فَاُولٰٓئِكَ هُمُ الۡفٰسِقُوۡنَ ﴿۵۵﴾

ఎవరినీ కల్పించరు.[90] ఇంత జరిగిన తరు వాత కూడా ఎవరైనా విశ్వాస ఘాతుకానికి పాల్పడితే ముమ్మాటికీ వారు అవిధేయు లవుతారు.[91]

ఇవి విశ్వాసం (ఈమాన్), మంచిపనులు (ఆమాలె సాలెహ్) అనే రెండు షరతులతో కూడుకున్నవి. ఒకటి మాత్రం నిజం – మార్గదర్శక ఖలీఫాల కాలంలో, ఖైరుల్ ఖురూన్ కాలంలో దేవుని ఈ వాగ్దానం నెరవేరింది. ఆ కాలంలో అల్లాహ్ ముస్లింలకు భూమిపై అధికారాన్ని వొసగాడు. తద్వారా వారు దేవుడు సమ్మతించి ఆమోదించిన జీవనధర్మాన్ని (ఇస్లాంను) నెలకొల్పారు. ధర్మోన్నతి కోసం అహరహం కృషిచేశారు. రాజ్యంలో నెలకొనివున్న అస్థిరత, అశాంతి అలజడుల స్థానంలో సుస్థిరతను, శాంతి భద్రతలను స్థాపించారు. మొదట్లో ముస్లింలు అవిశ్వాసులను చూసి భయపడేవారు. కాని అనతికాలంలోనే పరిస్థితి తద్భిన్నంగా తయారయింది. దైవప్రవక్త (సఅసం) పలికిన భవిష్యవాణి కూడా ఈ కాలంలో సంభవించింది. ఉదాహరణకు ప్రవక్త (సఅసం)వారు ఇలా చెప్పారు : "ఒక స్త్రీ 'హైరహ్' నుండి బయలుదేరి ఒంటరిగా ప్రయాణం చేస్తూ బైతుల్లాహ్ (కాబా గృహం)కు వచ్చి ప్రదక్షిణ చేస్తుంది. ఆమెకెలాంటి భీతిగానీ, ఆందోళనగానీ, ప్రాణభయంగానీ ఉండవు. ఈరాన్ సామ్రాజ్యానికి చెందిన ఖజానాలు మీ పాదాక్రాంతం అవుతాయి." (సహీహ్ బుఖారీ – కితాబుల్ మనాఖిబ్). కడకు ప్రవక్త (స) వారు చెప్పినట్లే జరిగింది. మహాప్రవక్త (స) ఇంకా ఈ విధంగా చెప్పారు : "అల్లాహ్ భూమిని నా కోసం కుంచింపజేశాడు. నేను తూర్పు పశ్చిమ భూభాగాలను చూశాను. నా కోసం భూమి కుంచింపజేయబడినంతవరకూ అతి త్వరలోనే నా అనుచర సమాజం రాజ్యవిస్తరణ అక్కడి వరకూ చేరుకుంటుంది." (ముస్లిం – కితాబుల్ ఫితన్....). ఈ మాట కూడా అక్షరాలా సత్యం అయింది. పారసీక, సిరియా, ఈజిప్టు రాజ్యాలు, ఆఫ్రికా రాజ్యాలు, ఇంకా ఇతర సుదూర ప్రాంతాలు జయించబడ్డాయి. బహుదైవారాధన, నాస్తికత్వం ఉన్న ఎన్నో రాజ్యాలలో ఏకదైవారాధనా దివ్వెలు వెలిగించబడ్డాయి. ఇస్లామీయ సంస్కృతీ నాగరికతలు ప్రపంచం నలుమూలలా విస్తరించాయి. అయితే దేవుని ఈ వాగ్దానం షరతులతో కూడుకున్నది.

ముస్లింల విశ్వాసం (ఈమాన్) బలహీనపడి, సదాచరణలో వారు వెనుకంజవేయగానే అల్లాహ్ వారి గౌరవోన్నతుల్ని పరాభవంగా, వారి ప్రాబల్యాన్ని పరాధీనతగా, వారి శాంతీసుస్థిరతల్ని అశాంతి అస్థిరతలుగా మార్చివేశాడు.

90. ఇక్కడ కూడా విశ్వాసం, సదాచరణలతోపాటు మరో మౌలిక షరతు విధించబడింది. అదే తౌహీద్ (ఏకదైవారాధన). ముస్లింలు ఏకదైవారాధన విషయంలో గట్టిగా ఉన్నప్పుడే దైవసహాయానికి అర్హులవుతారు. ఈ సుగుణం గనక వారిలో లేకుండాపోతే చెల్లాచెదురై, నిస్సహాయులుగా జీవితం గడపవలసి వస్తుంది. ఇది ముస్లింలకు ఒక హెచ్చరిక వంటిది.

وَاَقِيْمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ وَاَطِيْعُوا الرَّسُوْلَ لَعَلَّكُمْ تُرْحَمُوْنَ ﴿٥٦﴾

**56** నమాజును నెలకొల్పండి. జకాతును ఇవ్వండి. దైవప్రవక్తకు విధేయులుగా మసలుకోండి. తద్వారానే మీరు కరుణించ బడతారు.[92]

لَا تَحْسَبَنَّ الَّذِيْنَ كَفَرُوْا مُعْجِزِيْنَ فِي الْاَرْضِ ۚ وَمَاْوٰىهُمُ النَّارُ ۗ وَلَبِئْسَ الْمَصِيْرُ ﴿٥٧﴾

**57** ఈ అవిశ్వాసులు రాజ్యంలో (అటూ ఇటూ పరుగులు తీసి) మమ్మల్ని అశక్తుల్ని చేస్తారని[93] ఎన్నడూ తలపోయకు. వారి అసలు నివాసస్థలం నరకమే. అది మహా చెడ్డ గమ్యస్థానం.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لِيَسْتَاْذِنْكُمُ الَّذِيْنَ مَلَكَتْ اَيْمَانُكُمْ وَالَّذِيْنَ لَمْ يَبْلُغُوا الْحُلُمَ مِنْكُمْ ثَلٰثَ مَرّٰتٍ ۭ مِنْ قَبْلِ

**58** ఓ విశ్వాసులారా! మీ అధీనంలో వున్న మీ బానిసలుగానీ, ఇంకా ప్రాజ్ఞవయస్సుకు చేరని మీ పిల్లలుగానీ మూడు వేళల్లో మాత్రం మీ అనుమతి పొందిన మీదటే మీ వద్దకు రావాలి– 1. ఫజ్ర్ నమాజుకు పూర్వం, 2. మధ్యాహ్నం (జుహ్ర్) వేళ మీరు మీ బట్టలు విడిచి ఉన్నప్పుడు, 3. ఇషా నమాజు తరువాత.[94] ఈ మూడు

91. ఇక్కడ 'విశ్వాస ఘాతుకం' అంటే విశ్వాసానికి, సదాచరణకు, ఏకదైవారాధనకు దూరమవటం అని అర్థం. ఈ మూడింటికి దూరమైనంతనే మనిషి దైవవిధేయతా పరిధికి అవతల విసిరివేయబడతాడు–అవిశ్వాసం, అవిధేయతల ఊబిలో చిక్కుకు పోతాడు.

92. ముస్లింలకు ఇది ముఖ్య హితవు. వారు ఏనాటికయినా దేవుని కరుణానుగ్రహాలకు నోచుకోవాలంటే వారు స్వచ్ఛమైన ఏకదైవారాధనా మార్గాన్ని అవలంబిస్తూ, దైవప్రవక్త (సఅసం) సూచించిన పద్ధతిని అనుసరించాలి. దైవప్రవక్త సహచరులు (సహాబా) ఈ కరుణానుగ్రహాలకు నోచుకున్నారు.

93. (ఓ ముహమ్మద్!) నువ్వు నీ విరోధుల, ధిక్కారుల కరకు వైఖరిని చూసి కలవరం చెందకు. వారు అల్లాహ్‌ను లొంగదీయలేరు సుమా! అల్లాహ్ వారి మెడలు వంచి తీరుతాడు.

94. **'బానిసలు'** అంటే పురుష బానిసలు, స్త్రీ బానిసలు కూడా ఇందులో చేరి వున్నారు. ఈ ఆయతులో ప్రస్తావించబడిన ఆ 'మూడు వేళల్లో' మనిషి తన భార్యతో ఏకాంతంలో

صَلٰوةِ الْفَجْرِ وَحِيْنَ تَضَعُوْنَ ثِيَابَكُمْ مِّنَ الظَّهِيْرَةِ
وَمِنْۢ بَعْدِ صَلٰوةِ الْعِشَآءِ ۗ ثَلٰثُ عَوْرٰتٍ لَّكُمْ ؕ لَيْسَ عَلَيْكُمْ وَ
لَا عَلَيْهِمْ جُنَاحٌۢ بَعْدَهُنَّ ؕ طَوّٰفُوْنَ عَلَيْكُمْ بَعْضُكُمْ عَلٰى
بَعْضٍ ؕ كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ لَكُمُ الْاٰيٰتِ ؕ وَاللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ﴿۵۸﴾

వేళలు మీరు ఏకాంతం (పరదా)లో ఉండే వేళలు.[95] ఈ మూడు వేళల్ని మినహాయిస్తే (రాకపోకలు సాగించటంలో) మీపైగానీ, వారిపైగానీ ఎలాంటి దోషం లేదు.[96] (ఎందుకంటే) మీరు తరచూ ఒండొకరి దగ్గరకు వస్తూపోతూ ఉండవలసిన వారే.[97] ఈ విధంగా అల్లాహ్ తన ఆజ్ఞలను మీకు స్పష్టంగా విడమరచి చెబుతున్నాడు. అల్లాహ్ సంపూర్ణ జ్ఞాని, పరిపూర్ణ వివేకవంతుడు.

గడుపుతుంటాడు. లేదా అన్యులు ఎవరూ చూడదగని వస్త్రధారణలో ఉంటాడు. కనుక ఆ 'మూడు వేళల్లో' ఇంట్లోని చిన్నపిల్లలుగానీ, సేవకులుగానీ అనుమతి లేకుండా వారి గదులలోనికి వెళ్ళకూడదు.

95. మూలంలో **'ఔరాతిన్'** (**عَوْرٰتٍ**) అని ఉంది. **'ఔరతున్'** అనే పదానికి ఇది బహువచనం. అంతరాయం, లోపం అని ఈ పదానికి అసలు అర్థం. బహిర్గతం చేయటానికి మానవనైజం వాంఛించనిది అని దీని భావం. స్త్రీని 'ఔరత్'గా వ్యవహరించటంలోని మర్మం కూడా ఇదే. అంటే స్త్రీ తన అంగాంగాలను ప్రదర్శించటం, అర్థనగ్న, ముప్పాతిక నగ్న దుస్తుల్ని ధరించటం వాంఛనీయం కాదని, ఆమె తన అలంకరణను వ్యక్తపరచటం అభిలషణీయం కాదని అందుకే చెప్పబడింది. ఈ 'మూడు వేళలు' (ఫజ్ర్ నమాజుకు పూర్వం, జుహ్ర్ వేళ, ఇషా తరువాత) 'ఔరత్' వేళలు. అంటే ఈ వేళలు మీరు తెరమరుగున – ఏకాంతంలో – ఉండవలసిన వేళలు! ఇతరులు ఎవరూ ఆ స్థితిలో మిమ్మల్ని చూడటానికి మీరు ఇష్టపడని వేళలు!!

96. ఈ మూడు వేళలు తప్పితే మిగిలిన సమయాలలో మీ ఇంటి నౌకర్లు అనుమతి లేకుండా కూడా మీ ఇళ్ళల్లోకి రాకపోకలు సాగించవచ్చు.

97. ఈ కారణంగానే కాబోలు హదీసులో పిల్లి పరిశుద్ధ జంతువుగా పేర్కొనబడింది. "పిల్లి అశుద్ధమైనది కాదు. ఎందుకంటే అది అత్యధికంగా మీ వద్దకు (మీ ఇంట్లోకి) జొరబడుతూ ఉంటుంది" (అబూ దావూద్ – కితాబుత్తహారత్). ఇంటి యజమాని – ఇంటి నౌకరు కూడా ఎల్లవేళలా ఎదురు పడవలసినవారే. ఒకరితో ఇంకొకరికి తరచూ అవసరం పడుతూ ఉంటుంది. ఈ సాధారణ అవసరం దృష్ట్యానే దేవుడు ఈ రాకపోకల అనుమతిని ఇచ్చాడు. ఎందుకంటే దేవుడు సర్వజ్ఞాని. ఉచితానుచితాలను ఎరిగినవాడు. ప్రజల అవసరాలేమిటో, ఇబ్బందులేమిటో ఆయనకు పూర్తిగా తెలుసు.

وَإِذَا بَلَغَ الْأَطْفَالُ مِنكُمُ الْحُلُمَ فَلْيَسْتَأْذِنُوا كَمَا
اسْتَأْذَنَ الَّذِينَ مِن قَبْلِهِمْ ۚ كَذَٰلِكَ يُبَيِّنُ اللَّهُ لَكُمْ
آيَاتِهِ ۗ وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ ﴿٥٩﴾

**59** మరి మీ పిల్లలు (కూడా) ప్రాజ్ఞ వయస్సుకు చేరుకున్న తరువాత, తమ పూర్వీకులు అనుమతి పొందినట్లే వారు కూడా అనుమతి పొంది మరీ రావాలి.[98] అల్లాహ్ ఈ విధంగా తన ఆదేశాలను మీకు విశదపరుస్తున్నాడు. అల్లాహ్‌యే సర్వజ్ఞాని, వివేకసంపన్నుడు.

وَالْقَوَاعِدُ مِنَ النِّسَاءِ اللَّاتِي لَا يَرْجُونَ نِكَاحًا فَلَيْسَ
عَلَيْهِنَّ جُنَاحٌ أَن يَضَعْنَ ثِيَابَهُنَّ غَيْرَ مُتَبَرِّجَاتٍ
بِزِينَةٍ ۖ وَأَن يَسْتَعْفِفْنَ خَيْرٌ لَّهُنَّ ۗ وَاللَّهُ سَمِيعٌ
عَلِيمٌ ﴿٦٠﴾

**60** పెళ్ళిపై ఆశ (కోరిక) లేని వృద్ధ స్త్రీలు – తమ అందాలంకరణలు ప్రదర్శించే ఉద్దేశం లేకుండా – తమ పై దుప్పట్లను తీసేసినా తప్పులేదు.[99] అయినప్పటికీ వారు జాగ్రత్త వహిస్తే అది వారికే శ్రేయస్కరం.[100] అల్లాహ్ అంతా వినేవాడు, అన్నీ తెలిసినవాడు.

---

ఆయన జారీ చేసే ప్రతి ఉత్తర్వులో ఎన్నో మానవ ప్రయోజనాలు, పరమార్థాలు దాగి ఉంటాయి.

98. పిల్లలు పిల్లలే. కాని వారు యుక్తవయస్సుకు చేరుకున్న మీదట మాత్రం – వారు కూడా తమ పెద్దల సంప్రదాయాన్ని అనుసరించి – ఇస్లామీయ షరీయతు సూచించిన 'మర్యాదలను' పాటించవలసి ఉంటుంది. వారెప్పుడు, ఎవరి ఇంట్లోకి ప్రవేశించదలచినా ముందుగా అనుమతి తీసుకుని మరీ ప్రవేశించాలి.

99. **'పెండ్లి ఆశలేని వృద్ధ స్త్రీలు'** అంటే బహిష్టు ఆగిపోయి, సంతానం కనలేని స్త్రీలు అని భావం. ఈ వయసులో సాధారణంగా ఒక స్త్రీకి ఉండవలసిన లైంగిక వాంఛలు ఉండవు. ఆ వయసులో వివాహం పట్ల కూడా ఆమెకు ఆసక్తి ఉండదు. పురుషులు కూడా సాధారణంగా అలాంటి స్త్రీలను భార్యలుగా చేసుకోవటానికి సుముఖంగా ఉండరు. అలాంటి స్త్రీలకు పరదా విషయంలో కొంత సడలింపు ఇవ్వబడింది. తమ అందాలను ప్రదర్శించే ఉద్దేశం లేకుండా వారు బురఖా ధరించక పోయినా, ఒంటిపై దుప్పటి వేసుకోకపోయినా అది విపరీతం అనిపించుకోదు. దీన్నిబట్టి విదితమయ్యేదేమిటంటే కొంతమంది స్త్రీలు అందం, ఆకర్షణ లేకపోయినా అందంగా ముస్తాబై, తమ అలంకరణను ఇతరులముందు ప్రదర్శించేందుకు ప్రయత్నించవచ్చు. అలాంటి ప్రదర్శనాబుద్ధి ఉన్న వారు పరదాను పాటించటమే ఉత్తమం.

100. అంటే అలాంటి వృద్ధ మహిళలు కూడా దుప్పటిని కప్పుకుంటూ, సాధ్యమైనంత వరకు పరదా నియమాలను పాటించటం ఉత్తమం.

لَيْسَ عَلَى الْأَعْمَىٰ حَرَجٌ وَلَا عَلَى الْأَعْرَجِ حَرَجٌ
وَلَا عَلَى الْمَرِيضِ حَرَجٌ وَلَا عَلَىٰ أَنفُسِكُمْ أَن تَأْكُلُوا
مِن بُيُوتِكُمْ أَوْ بُيُوتِ آبَائِكُمْ أَوْ بُيُوتِ أُمَّهَاتِكُمْ
أَوْ بُيُوتِ إِخْوَانِكُمْ أَوْ بُيُوتِ أَخَوَاتِكُمْ أَوْ بُيُوتِ

**61** గుడ్డివానిపైగానీ, కుంటివానిపైగానీ, వ్యాధిగ్రస్తునిపైగానీ, స్వయంగా మీపైన గానీ – మీ ఇండ్లలో నుంచి అయినా లేదా మీ తండ్రుల ఇళ్ళ నుంచి అయినా లేదా మీ తల్లుల ఇళ్ల నుంచి అయినా, లేదా మీ అన్నదమ్ముల ఇళ్లనుంచి అయినా లేదా మీ అక్కాచెల్లెళ్ల ఇళ్ల నుంచి అయినా, లేదా మీ పిన తండ్రుల ఇళ్లనుంచి అయినా,[101] లేదా మీ మేనత్తల ఇళ్లనుంచి అయినా లేదా మీ మేనమామల ఇళ్లనుంచి అయినా లేదా మీ పినతల్లుల ఇళ్లనుంచి అయినా లేదా తాళపు చెవులు మీ అధీనంలో వున్న ఇళ్లనుంచి అయినా లేదా మీ స్నేహితుల ఇళ్లనుంచి అయినా – ఏమైనా (ఆహార వస్తువులు)[102] తీసుకుని తింటే అది

101. ప్రవక్త సహచరులు (రజి) యుద్ధాలకు వెళ్ళినప్పుడు వికలాంగులకు తమ ఇంటి తాళపు చెవులు ఇచ్చివెళ్ళేవారు. తమ ఇంట్లోని ఆహార పదార్థాలను తీసుకుని తినేందుకు కూడా వారికి అనుమతి ఇచ్చేవారు. అయినప్పటికీ ఈ వికలాంగ సహాబీలు (రజి) ఇంటి యజమానుల పరోక్షంలో, వారి ఇండ్లలోని ఆహార వస్తువులను తీసుకుని తినటం ధర్మసమ్మతం కాదని భావించేవారు. అలాంటి వారిని ఉద్దేశించి అల్లాహ్, వారు తమ ఆత్మీయుల, బంధువుల ఇండ్లనుంచి ఏదైనా తీసుకుని తిన్నా, తాళపు చెవులు తమ అధీనంలో వున్న ఇళ్లలోనుంచి తీసుకుని తిన్నా తప్పులేదని స్పష్టం చేశాడు.

మరికొందరు ఈ ఆయతును ఈ అర్థంలో తీసుకున్నారు : ఆరోగ్యవంతులైన సహాబీలు (రజి) అవిటివారైన సహాబీలతో కలసి భోజనం చేయటానికి తడబడేవారు. కారణం: తాము ఎక్కువగా తిని, అవిటివారు తక్కువగా తిన్నపక్షంలో తాము వారికి అన్యాయం చేసినవారమవుతామేమోనని, దాని గురించి అల్లాహ్ సమక్షంలో ప్రశ్నించబడతామేమోనని భయపడేవారు. మరోవైపు వికలాంగులు (అవిటివారు) కూడా ఆరోగ్యవంతులతో, శ్రీమంతులతో కలసి కూర్చుని తినటానికి మొహమాటపడేవారు. ఎందుకంటే తమవల్ల వారికి అసౌకర్యం కలుగుతుందేమోనని వారు తలపోసేవారు. అయితే ఇందులో ఆక్షేపణీయమైన విషయం ఏమీ లేదని అల్లాహ్ ఇరువర్గాల వారికి కూడా స్పష్టం చేశాడు.

102. **'ఆహార వస్తువులు'** అంటే అతి సామాన్యమైన వస్తువులు అని భావం. ఇంటి

اَعْمَامِكُمْ اَوْ بُيُوْتِ عَمّٰتِكُمْ اَوْ بُيُوْتِ اَخْوَالِكُمْ اَوْ بُيُوْتِ خٰلٰتِكُمْ اَوْ مَا مَلَكْتُمْ مَّفَاتِحَهٗۤ اَوْ صَدِيْقِكُمْ ؕ لَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ اَنْ تَاْكُلُوْا جَمِيْعًا اَوْ اَشْتَاتًا ؕ فَاِذَا دَخَلْتُمْ بُيُوْتًا فَسَلِّمُوْا عَلٰۤى اَنْفُسِكُمْ تَحِيَّةً مِّنْ عِنْدِ اللّٰهِ مُبٰرَكَةً طَيِّبَةً ؕ كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ لَكُمُ الْاٰيٰتِ لَعَلَّكُمْ تَعْقِلُوْنَ ﴿٦١﴾

అభ్యంతరకరం ఏమీ కాదు. మీరంతా కలిసి భుజించినా, లేక వేర్వేరుగా భుజించినా తప్పులేదు.[103] అయితే మీరు ఇండ్లలో ప్రవేశించేటప్పుడు మాత్రం మీ స్వయానికి సలాం చేసుకోండి.[104] ఇది అల్లాహ్ తరఫు నుంచి అవతరించిన, మేలుకొరకు చేయబడే ప్రార్థన, శుభకరమైనది, పవిత్రమైనది. ఈ విధంగా అల్లాహ్ మీరు గ్రహించగలందులకు తన ఆజ్ఞలను మీకు తేటతెల్లం చేస్తున్నాడు.

యజమానుల పరోక్షంలో దాచిపెట్టిన ఖరీదైన వస్తువులనుగానీ, నిల్వచేసి ఉంచిన ఆహారధాన్యాలనుగానీ తీసుకోకూడదు. అలాంటి వస్తువులను తీసుకోవటం అధర్మం. (ఐసరుత్తఫాసీర్)

ఇకపోతే ఒక తండ్రి పాలిట కొడుకుల ఇల్లు స్వంత ఇల్లు లాంటిదే. ఒక హదీసులో మహాప్రవక్త (సఅసం), "నువ్వూ, నీ ఆస్తి కూడా నీ తండ్రిదే" అని తీర్పు ఇవ్వటం గమనార్హం. (ఇబ్ను మాజ - నెం. 2291; ముస్నదె అహ్మద్–2/179, 204, 214). వేరొక హదీసులో, "మనిషి సంతానం కూడా అతని సంపాదన లోనిదే" అని వుంది (ఇబ్ను మాజ– నెం.2137, అబూ దావూద్ - 3528, అల్‌బానీ ఈ హదీసుని ప్రామాణికమైనదిగా ఖరారు చేశారు).

103. ఈ వాక్యం ద్వారా ఇంకొక సంకోచం కూడా దూరం చేయబడింది. కొంతమంది ఒంటరిగా భోజనం చేయటాన్ని ఇష్టపడరు. నలుగురితో కలసి భుజించటం తప్పనిసరి అని భావిస్తారు. అందుకే కలసి భుజించినా, వేర్వేరుగా – ఒంటరిగా – భుజించినా దోషం లేదనీ, రెండూ సమ్మతమేనని అల్లాహ్ స్పష్టం చేశాడు. అయితే కలిసి తినటం ఒంటరిగా తినటం కన్నా మంచి పద్ధతి. హదీసుల ద్వారా కూడా ఈ విషయం రూఢీ అవుతోంది. (ఇబ్నె కసీర్)

104. తమ ఇండ్లలోకి వెళ్ళేటప్పుడు పాటించవలసిన నియమ నిబంధనలు ఇక్కడ తెలియజేయబడ్డాయి. వారు ఇంట్లోని వారికి 'సలాం' చేయాలి. మనిషి తన ఇల్లాలికి, కన్నపిల్లలకు సలాం చేయడానికి ఇబ్బంది పడవచ్చుగాక! కాని మనిషికి తన 'అహం'కన్నా 'దైవాదేశం' ముఖ్యం అని మరువరాదు. అతను దైవాదేశాన్ని పాటించి, తన ఆలుబిడ్డలను దీవించటంలో సిగ్గుపడాల్సిన పనేముందీ?

**62** అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను నమ్ముతూ, ఏదైనా సామూహిక వ్యవహారంలో దైవప్రవక్త వెంట ఉన్నప్పుడు ఆయన అనుమతి పొందనంత వరకూ ఎక్కడికీ పోకుండా ఉండేవారే సిసలైన విశ్వాసులు. అలాంటి (కీలక) సమయాలలో నీ నుండి అనుమతి తీసుకునే వారే వాస్తవానికి అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను విశ్వసించినవారు.[105] కనుక (ఓ ప్రవక్తా!) అలాంటి వారు ఎప్పుడయినా, ఏదయినా తమ పని మీద నీ నుండి సెలవు కోరితే, వారిలో నువ్వు తలచిన వారికి సెలవు ఇస్తూ ఉండు. ఇంకా వారి మన్నింపు కొరకు అల్లాహ్‌ను వేడుకుంటూ ఉండు. నిశ్చయంగా అల్లాహ్ క్షమాశీలి, కృపాకరుడు.

إِنَّمَا الْمُؤْمِنُونَ الَّذِينَ آمَنُوا بِاللَّهِ وَرَسُولِهِ وَإِذَا كَانُوا
مَعَهُ عَلَىٰ أَمْرٍ جَامِعٍ لَّمْ يَذْهَبُوا حَتَّىٰ يَسْتَأْذِنُوهُ ۚ إِنَّ
الَّذِينَ يَسْتَأْذِنُونَكَ أُولَٰئِكَ الَّذِينَ يُؤْمِنُونَ بِاللَّهِ وَرَسُولِهِ ۚ
فَإِذَا اسْتَأْذَنُوكَ لِبَعْضِ شَأْنِهِمْ فَأْذَن لِّمَن شِئْتَ مِنْهُمْ
وَاسْتَغْفِرْ لَهُمُ اللَّهَ ۚ إِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿٦٢﴾

**63** మీరు దైవప్రవక్త పిలుపును, మీలో ఒండొకరిని పిలుచుకునే మామూలు పిలుపులా అనుకోకండి.[106] మీలో ఒకరి వెనుక ఒకరు దాక్కుంటూ మెల్లగా జారుకునే వారెవరో అల్లాహ్‌కు తెలుసు.[107]

لَّا تَجْعَلُوا دُعَاءَ الرَّسُولِ بَيْنَكُمْ كَدُعَاءِ بَعْضِكُم بَعْضًا ۚ قَدْ
يَعْلَمُ اللَّهُ الَّذِينَ يَتَسَلَّلُونَ مِنكُمْ لِوَاذًا ۚ فَلْيَحْذَرِ الَّذِينَ

105. శుక్రవారం నమాజు, పండుగ నమాజుల సందర్భంగా ముస్లింలు అందరూ ఒకచోట సమావేశమయ్యేవారు. అలాగే దేశ ఆంతరంగిక వ్యవహారాలపై, విదేశాంగ వ్యవహారాలపై సంప్రతించే నిమిత్తం దైవప్రవక్త (సఅసం) కబురంపగానే ముస్లింలు హాజరయ్యేవారు. ఏదైనా బలమైన కారణంపై రాలేని పక్షంలో వారు దైవప్రవక్త నుండి ఆ మేరకు అనుమతి పొందేవారు. కాని కపటుల పరిస్థితి మాత్రం దీనికి భిన్నంగా ఉండేది. వారు అనుమతి తీసుకోకుండానే గైర్హాజరయ్యేవారు.

106. దీనికి ఒక భావం ఇది : మీరు ఒకరింకొకరిని పేరుపెట్టి పిలిచినట్లుగా దైవప్రవక్త (సఅసం)ను పిలువకండి. ఉదాహరణకు : "ఓ ముహమ్మద్ (సఅసం)!" అని సంబోధించకూడదు. "ఓ దైవప్రవక్తా (సఅసం)!" అని సంబోధించాలి (ఇది ప్రవక్త ప్రత్యక్ష సహచరుల్ని ఉద్దేశించి చేయబడిన సూచన).

يُخَالِفُونَ عَنْ أَمْرِهِ أَنْ تُصِيبَهُمْ فِتْنَةٌ أَوْ يُصِيبَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٦٣﴾

వినండి! ఎవరు ప్రవక్త ఆజ్ఞను ఎదిరిస్తున్నారో వారు, తమపై ఏదయినా ఘోర విపత్తు వచ్చిపడుతుందేమోనని[108] లేదా తమను ఏదయినా బాధాకరమైన శిక్ష చుట్టుముడుతుందేమోనని భయపడాలి.

أَلَا إِنَّ لِلَّهِ مَا فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ ۖ قَدْ يَعْلَمُ مَا أَنْتُمْ عَلَيْهِ وَيَوْمَ يُرْجَعُونَ إِلَيْهِ فَيُنَبِّئُهُمْ بِمَا عَمِلُوا ۗ وَاللَّهُ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ﴿٦٤﴾

**64** వినండి! భూమ్యాకాశాలలో ఉన్న సమస్తమూ అల్లాహ్‌దే.[109] మీ స్థితిగతుల గురించి ఆయనకు బాగా తెలుసు.[110] వారందరూ ఆయన వైపుకు మరలించబడిన రోజున, వారు చేసిన కర్మలన్నింటినీ ఆయన వారికి తెలియపరుస్తాడు. అల్లాహ్ ప్రతిదీ క్షుణ్ణంగా తెలిసినవాడు.

రెండవ భావం ఇది : మీరు దైవప్రవక్త (స) శాపాన్ని సాధారణ వ్యక్తుల శాపంలా తలపోయకండి. ఎందుకంటే దైవప్రవక్త (స) ఏమని వేడుకున్నా అది ఆమోదించబడుతుంది. కాబట్టి మీరు దైవప్రవక్త దీవెనలు పొందండి. ఆయన (స) మనసు నొప్పించేలా ప్రవర్తించి, ఆయన అభిశాపానికి గురికాకండి. ఒకవేళ మీరలా చేశారంటే మీ వినాశం తప్పదు.

107. ఆనాటి కపటులను ఉద్దేశించి ఈవిధంగా చెప్పబడింది. ఏదైనా ముఖ్య విషయంపై సామూహికంగా సలహా సంప్రతింపులు జరుపుతున్నప్పుడు కపటులు మొహం చాటేసి, నెమ్మదిగా సమావేశం నుంచి బయటపడేవారు.

108. ఇక్కడ **'ఘోర విపత్తు'** అంటే హృదయాల వక్రత అని అర్థం. ఈ వక్రతే మనిషిని విశ్వాస భాగ్యానికి నోచుకోకుండా చేస్తుంది. దైవప్రవక్త (స) ఆజ్ఞల పట్ల నిర్లక్ష్య ధోరణి, వ్యతిరేకత మూలంగా హృదయాలలో ఈ రకమైన 'వక్రత' జనిస్తుంది. ఎవరయితే ఈ రోగానికి లోనై విశ్వసించటానికి నిరాకరిస్తారో వారు శాశ్వితమైన నరకయాతనను కొని తెచ్చుకున్నవారవుతారు. అందుకే అనుదినం, అనుక్షణం దైవప్రవక్త (స) విధానాన్ని, సంప్రదాయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. ఎందుకంటే దైవప్రవక్త (స) విధానానికి అనుగుణంగా ఉండే సత్కర్మలే దైవసన్నిధిలో స్వీకారయోగ్యం అవుతాయి. మిగిలినవన్నీ త్రోసిపుచ్చబడతాయి. మహనీయ ముహమ్మద్ (సఅసం) వారు స్వయంగా ఇలా ప్రవచించారు : "ఎవరయినా మా విధానంతో సంబంధం లేకుండా ఏదన్నా సదాచరణ చేస్తే అది త్రోసిపుచ్చబడుతుంది." (బుఖారీ, ముస్లిం).

109. సృష్టిరీత్యాగానీ, సార్వభౌమత్వం రీత్యాగానీ, అజమాయిషీ దృష్ట్యాగానీ – సర్వవిధాలా ఆయనే తిరుగులేనివాడు. ఆయన కోరిన విధంగా వస్తువుల పంపకం చేయగలడు. తాను కోరిన వారికి కోరినంత ఇవ్వగలడు. కాని అనుయాయులు మాత్రం తమ ప్రవక్త (స) విషయంలో అల్లాహ్‌కు భయపడుతూ ఉండాలి. దైవప్రవక్త (స) మాటను జవదాటకూడదు. ఆయన (స) ఏదైనా విషయం నుండి వారిస్తే దానికి ఖచ్చితంగా కట్టుబడి ఉండాలి. అసలు దైవప్రవక్త (స)ను దేవుడు పంపటంలోని ప్రధాన ఉద్దేశం ఇదే.

110. దైవప్రవక్త (సఅసం) ఆజ్ఞలను ఎదిరించే వారికి ఇది హెచ్చరిక! దైవప్రవక్త (స) అభిమతానికి వ్యతిరేకంగా కార్యకలాపాలను కొనసాగించేవారు నిర్భయంగా, నిశ్చింతగా ఉండరాదు. ఎందుకంటే వారి లోగుట్టును గురించి అల్లాహ్‌కు అంతా తెలుసు. వారి సంకల్పాలను, చేష్టలను బట్టి ఆయన అంతిమ దినాన బహుమతి ఇవ్వటమో, శిక్ష విధించటమో చేస్తాడు.